చురక

దేవుడిపుడు గుడిలో నుండి
దేశమంతా తిరుగుతుండు
ఓట్ల కొరకు స్లోగనయ్యి
ఒక పార్టీలో ఒదుగుతుండు.

మతం రాజకీయంగా
మార్చుతుండ్రు ఇది సత్యం
ప్రజాస్వామ్య వ్యవస్థకు
ప్రమాదమె ఇక నిత్యం



-వేల్పుల నారాయణ
9440433475

# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com


## ప్రజాపాలన దరఖాస్తులపై సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం

హైదరాబాద్, ఫిబ్రవరి 1: ప్రజాపాలను సంబంధించిన దరఖా స్తులను మరోసారి పరిశీలించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. డి ప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రు లు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి సచివాలయంలో నిర్వహించిన సమావేశమయ్యారు. కేంద్ర కేబినెట్ సబ్ కమిటీతో కలిసి ప్రజా పాలన దరఖాస్తులపై సీఎం రేవంత్ రెడ్డి రివ్యూ నిర్వహించారు. ప్రజా పాలన దరఖాస్తుల్లో డూప్లికేట్, పలు తప్పులు ఉండటంతో అర్హులైన వారు నష్టపోకుండా ఉండేందుకు దరఖాస్తులను మరోసారి పరిశీలించాలని అధికారులకు సూచించారు. ప్రజాపాలనలో ఐదు గ్యారంటీలకు కలిపి 1,09,01,255 దరఖాస్తులు వచ్చాయి. ఈ దరఖాస్తులకు సంబంధించిన డేటా ఎంట్రీ ప్రక్రియ జనవరి 12వ తేదీ నాటికి పూర్తయ్యింది. ఈ మొత్తం దరఖాస్తుల్లో 2.82 లక్షల డూప్లికేట్ దరఖాస్తులు గుర్తించారు. రేషన్ కార్డులు, ఆధార్ కార్డుల నంబర్లు లేకుండా ఉన్నవి.. ఒకవేళ నంబర్లు ఉన్న తప్పుగా ఉన్న దరఖాస్తులను కూడా గుర్తించారు. ఈ క్రమంలో అసలైన అర్హులు నష్టపోకుండా ఉండేందుకు.. వీటిని మరోసారి పరిశీలించాలని సీఎం ఆదేశించారు.


హైదరాబాద్ శుక్రవారం 2-2-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :30 సంచిక:143 పేజీలు:6 వెల: రూ.1/-


# నిర్మలా సీతారామన్ 2024-25 మధ్యంతర బడ్జెట్



**-రూ. 47.66 లక్షల కోట్లుగా ప్రభుత్వం అంచనా**

**-రుణేతర ఆదాయం రూ.30.80 లక్షల కోట్లు**

**-నికర రుణాలు రూ. 11.75 లక్షల కోట్లు**

న్యూ డిల్లీ ఫిబ్రవరి 1 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మధ్యంతర బడ్జెట్ 2024-25ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. ఆర్థిక సంవత్సరం 2025 మొత్తం వ్యయం రూ. 47.66 లక్షల కోట్లుగా ప్రభుత్వం అంచనా వేస్తోందన్నారు. రుణేతర ఆదాయం రూ.30.80 లక్షల కోట్లు ఉండొచ్చని, నికర రుణాలు రూ. 11.75 లక్షల కోట్లుగా ఉండొచ్చని ప్రభుత్వం అంచనా వేసింది.

ప్రతి ఇంటికి నీరు, అందరికీ విద్యుత్, గ్యాస్, ఆర్థిక సేవలు, బ్యాంకు ఖాతాలు తెరిచేలా కృషి చేశామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ఆహార సమస్యలు పరిష్కరించబడ్డాయని చెప్పారు. 80 కోట్ల మందికి ఉచితంగా ఆహార ధాన్యాలు అందించామని తెలిపారు. ప్రాథమిక అవసరాలు నెరవేరాయని, దీని కారణంగా గ్రామీణ ప్రాంతాల ప్రజల ఆదాయం పెరిగిందని తెలిపారు. 2047 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందని ప్రకటించారు. ప్రజలకు సాధికారత కల్పించేందుకు కృషి చేస్తున్నామని, అవినీతి, బంధుప్రీతిని అంతం చేశామని చెప్పారు.

మా ప్రభుత్వం సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తోంది. మా దేశం యువత ఆకాంక్షలు ఉన్నతమైనవి, వర్తమానంలో ఉజ్వల భవిష్యత్తుపై ఆశ విశ్వాసం కల్గి ఉన్నారు. గత 10 ఏళ్లలో భారత ఆర్థిక వ్యవస్థలో అపూర్వమైన మార్పు వచ్చింది. 2014లో దేశం పెద్ద సవాళ్లను ఎదుర్కొంది. ప్రభుత్వం ఆ సవాళ్లను అధిగమించి నిర్మాణాత్మక సంస్కరణలు చేపట్టింది. ప్రజాహిత సంస్కరణలు అమలు చేశామని నిర్మలా అన్నారు.

### బడ్జెట్ ప్రసంగంలో పలు కీలక విషయాలు

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో పలు కీలక విషయాలు వెల్లడించారు. మధ్యంతర బడ్జెట్‌ను సమర్పిస్తూ ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రస్తావించారు. దేశ ప్రజల సగటు ఆదాయం 50 శాతం పెరిగిందన్నారు. గత పదేళ్లలో భారత ఆర్థిక వ్యవస్థలో మార్పులు వచ్చాయని చెప్పారు. దేశ ప్రజలు భవిష్యత్తు వైపు ఆశగా, ఆశావాదంతో చూస్తున్నారన్న ఆమె.. ప్రజల ఆశీర్వాదంతో 2014లో ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలోని తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు 'సబ్‌కా సాథ్.. సబ్‌కా వికాస్' మంత్రంతో దేశం పెను సవాళ్లను ఎదుర్కొంటోందని గుర్తు చేసుకున్నారు. ఆ సవాళ్లను సీరియస్‌గా తీసుకున్న మోదీ ప్రభుత్వం.. వాటిని సమర్థవంతంగా అధిగమించిందని వెల్లడించారు.

### ఇంకా ఏమన్నారంటే..?

'మా ప్రభుత్వం సర్వతోముఖాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోంది. అందరికీ ఇల్లు, ఇంటింటికి నీరు, బ్యాంకు ఖాతా, ఆర్థిక సేవలు అందిస్తున్నాం. 80 కోట్ల మందికి ఉచిత రేషన్ ఇస్తున్నాం. తద్వారా ఆహార సంక్షోభాన్ని సమర్థంగా ఎదుర్కొన్నాం. రైతులకు మద్దతు ధర పెంచాం. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పెద్దపీట వేశాం. అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను అందించాం. పేదలు, మహిళలు, యువత, రైతులపై ప్రత్యేక దృష్టి సారించాం. అందరినీ కలుపుకొని సమ్మిళిత అభివృద్ధికి కృషి కొనసాగుతోంది..' అని నిర్మలా సీతారామన్ పార్లమెంట్ వేదికగా స్పష్టం చేశారు.

దేశ ఆర్థిక వ్యవస్థ సరైన దిశలో ఉందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. మా ప్రభుత్వం పారదర్శక పాలనపై దృష్టి సారించింది. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద రానున్న ఐదేళ్లలో గ్రామీణ ప్రాంతాల్లో మరో రెండు కోట్ల ఇళ్లు నిర్మిస్తామని నిర్మల తెలిపారు. మధ్య తరగతి కోసం ఇళ్ల నిర్మాణానికి ప్రాధాన్య మిస్తామని చెప్పారు. జిల్లాలు, బ్లాక్‌ల అభివృద్ధి కోసం రాష్ట్రాలతో కలిసి పనిచేస్తున్నామని గుర్తు చేశారు.

రూఫ్ టాప్ సోలార్ పాలసీ కింద కోటి ఇళ్లకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామని నిర్మల వెల్లడించారు. బస్తీలు, అద్దె ఇళ్లలో ఉండేవారి సొంత ఇంటి కలను త్వరలోనే నిజం చేస్తామని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. అందరికీ ఇళ్లు, ప్రతి ఇంటికి నీరు, అందరికీ విద్యుత్, అందరికీ వంటగ్యాస్, అందరికీ బ్యాంకు ఖాతాల ద్వారా ప్రతి ఇల్లు, వ్యక్తి లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలు రికార్డు సమయంలో చేస్తామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు.

మా ప్రభుత్వం సర్వతోముఖా భివృద్ధికి కృషి చేస్తోందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. దేశంలో పర్యాటక కేంద్రాల అభివృద్ధిని వేగవంతం చేస్తామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. పర్యాటక రంగంలో అభివృద్ధి వేగవంతమవుతోందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. దేశంలో పర్యాటక కేంద్రాల అభివృద్ధిని వేగవంతం చేస్తామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. పర్యాటక రంగంలో అభివృద్ధి వేగవంతవవుతోందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

ఈ క్రమంలో టైర్ 2, టైర్ 3 నగరాలను విమానాల ద్వారా అనుసంధానిస్తామని తెలిపారు. దీంతోపాటు లక్షద్వీప్‌లో కొత్త ప్రాజెక్టులు ప్రారంభమవుతాయని అన్నారు.

భారతీయులు పెద్ద సంఖ్యలో వెళ్లే ద్వీప సమూహ దేశమైన మాల్దీవులతో దౌత్యపర మైన వివాదం తర్వాత చాలా మంది భారతీయులు లక్షద్వీప్‌ను ప్రత్యామ్నాయ గమ్యస్థానంగా చూస్తున్నారని గుర్తు చేశారు. ఈ క్రమంలో పర్యాటక రంగంలో విదేశీ పెట్టుబడులను ప్రోత్సహిస్తామన్నారు. 75 వేల కోట్ల రుణాన్ని వడ్డీ లేకుండా ఇచ్చామని ప్రస్తావించారు. ఎఫ్‌డీఐలు కూడా 2014 నుంచి 2023కి భారీగా పెరిగాయని అన్నారు. జీవ ఇంధనం కోసం ప్రత్యేక పథకాన్ని తీసుకొచ్చామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ప్రజా రవాణా కోసం ఈ వాహనాలు అందుబాటులోకి వస్తాయి. రైల్వే సముద్ర మార్గాన్ని అనుసంధానం చేయడంపై కూడా దృష్టి సారిస్తున్నట్లు వెల్లడించారు. ఈ క్రమంలో పూర్తి బడ్జెట్ జూలైలో వస్తుందని నిర్మల వెల్లడించారు. అభివృద్ధి చెందిన భారతదేశానికి సంబంధించిన రోడ్‌మ్యాప్‌ను ఇందులో ప్రదర్శించనున్నారు. మౌలిక సదుపాయాల కోసం 11 శాతం ఎక్కువగా ఖర్చు చేయనున్నారు. జనాభా పెరుగుదలపై కమిటీని ఏర్పాటు చేశారు.

## 58 నిమిషాలు ప్రసంగించిన నిర్మలా సీతారామన్!

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ (నరేంద్ర మోదీ 2.0 ప్రభుత్వ చివరి బడ్జెట్‌ను గురువారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. 58 నిమిషాల పాటు బడ్జెట్ ప్రసంగం కొనసాగించారు. ఇంతవరకూ ఆమె ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లతో పోల్చుకుంటే అత్యంత తక్కువ సమయంలో బడ్జెట్ ప్రసంగం ముగించడం ఇదే ప్రథమం. ఒక రకంగా చెప్పుకుంటే.. మునుపటి ప్రసంగాలు, బడ్జెట్‌తో పోలిస్తే.. నిర్మలమ్మ బడ్జెట్ రికార్డ్ బ్రేక్ అని నిపుణులు చెబుతున్న పరిస్థితి.

నిర్మలా సీతారామన్ గత ప్రసంగాలను పరిశీలిస్తే, 2019లో 137 నిమిషాల పాటు ఆమె బడ్జెట్ ప్రసంగం సాగించారు. 2020లో 162 నిమిషాల పాటు సుదీర్ఘంగా ప్రసంగించారు. 2021లో 110 నిమిషాలు, 2022లో 92 నిమిషాలు ప్రసంగించారు. 2023లో 87 నిమిషాల పాటు ఆమె ప్రసంగం సాగింది. ఈసారి (2024) తాత్కాలిక బడ్జెట్ కావడంతో 58 నిమిషాలతో ప్రసంగం ముగిసింది. 2019 జూలై నుంచి ఐదు సార్లు పూర్తి బడ్జెట్‌ను నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. గురువారం ప్రవేశపెట్టిన బడ్జెట్‌తో గత ఆర్థిక మంత్రులు మన్మోహన్ సింగ్, అరుణ్ జైట్లీ, పి.చిదంబరం, యశ్వంత్ సిన్హాల రికార్డులను ఆమె అధిగమించారు.

## మధ్య తరగతి ప్రజలకు కొత్తగా గృహనిర్మాణ విధానం : నిర్మలా సీతారామన్



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: మధ్య తరగతి కోసం కొత్తగా గృహ నిర్మాణ విధానం తీసుకురాబోతున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. పార్లమెంట్‌లో మధ్యంతర బడ్జెట్ ప్రసంగంలో ఈ విషయాన్ని వెల్లడించారు. బస్తీలు, అద్దె ఇండ్లల్లో ఉండే వారి సొంతింటి కలను నెరవేరుస్తామని ప్రకటించారు. ఇంటి నిర్మాణానికి, కొనుగోలుకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ఇస్తుందని వెల్లడించారు. మధ్య తరగతి కోసం కోసం కొత్తగా గృహనిర్మాణం విధానం తీసుకురాబోతున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పీఎం ఆవాస్ యోజన ఇండ్లలో 70శాతం మహిళల పేరు పైనే ఇచ్చామన్నారు. కొవిడ్ కారణంగా సవాళ్లు ఉన్నప్పటికీ, ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ అమలు కొనసాగించామన్నారు.

3 కోట్ల ఇళ్ల లక్ష్యాన్ని చేరుకోవడానికి దగ్గరగా ఉన్నామన్నారు. రాబోయే ఐదు సంవత్సరాల్లో మరో 2 కోట్ల ఇళ్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా బడ్జెట్ ప్రసంగం వినిపిస్తూ.. జీడీపీకి ప్రభుత్వం కొత్త అర్థం చెప్పిందన్న ఆర్థిక మంత్రి.. జీడీపీ అంటే గవర్నెన్స్, డెవలప్‌మెంట్ పెర్ఫార్మెన్స్ అని కొత్త అర్థం ఇచ్చామన్నారు. పదేళ్లలో ద్రవ్యోల్బణాన్ని సమతుల్యంగా ఉంచామన్నారు. పదేళ్లలో ప్రజల వాస్తవ ఆదాయం 50శాతానికిపైగా పెరిగిందన్నారు. వాసవ్త ఆదాయ పెరుగుదల ప్రజల జీవన ప్రమాణాలు పెంచిందన్నారు. ఆశాలు, అంగన్‌వాడీలకు ఆయుష్మాన్ భారత్ పథకం వర్తింపజేస్తున్నట్లు ప్రకటించారు.

## స్వల్పంగా పెరిగిన వాణిజ్య గ్యాస్ సిలిండర్ల ధరలు

న్యూ డిల్లీ ఫిబ్రవరి 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టనున్న తరుణంలో ఫిబ్రవరి నెల ప్రారంభం కానుండటంతో చమురు కంపెనీలు గ్యాస్ సిలిండర్ ధరలను ప్రకటించాయి. వాణిజ్య గ్యాస్ సిలిండర్ల ధరలను స్వల్పంగా పెంచగా.. దేశీయ గ్యాస్ సిలిండర్ ధరలలో ఎలాంటి మార్పు లేదు. డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధరలను చివరగా ఆగస్టు 30న సవరించిన చమురు కంపెనీలు.. ఇప్పటి వరకు ఎలాంటి మార్పు చేయలేదు. దేశంలోని ప్రధాన నగరాల్లో గ్యాస్ ధరలు ఎలా ఉన్నాయో ఓసారి చూద్దాం..

### స్వల్పంగా పెరిగిన గ్యాస్ ధరలు..

వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధర స్వల్పంగా మారింది. దేశ రాజధాని ఢిల్లీలో వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధర రూ. 14 పెరగగా, కోల్‌కతాలో రూ.18 పెరిగింది. హైదరాబాద్‌లో రూ. 17 పెరిగింది. విజయవాడలో రూ. 17 పెరిగింది. ముంబైలో రూ.15 పెరిగింది. చెన్నైలో రూ.12.50 పెరిగింది. ఆయా నగరాల్లో వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధర పెరిగిన తరువాత రేట్స్ ఇలా ఉన్నాయి.

ఢిల్లీ – రూ. 1769.50
ముంబై – రూ. 1723.50
కోల్‌కతా – రూ. 2047.00
విజయవాడలో రూ. 1934.50
చెన్నై – రూ.1937.00
హైదరాబాద్ – రూ. 2002.00

### డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధరలు..

డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధరలో ఎలాంటి మార్పు లేదు. దేశీయ సిలిండర్ల ధరల్లో వరుసగా ఆరోసారి ఎలాంటి మార్పు లేదు. తాజాగా లెక్కల ప్రకారం దేశ రాజధాని ఢిల్లీలో డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధర రూ.903. కోల్‌కతాలో ధర రూ.929గా ఉంది. ముంబై ప్రజలు గృహ గ్యాస్ సిలిండర్ ధర రూ.902.50 చెల్లించాలి. చెన్నైలో డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధర రూ.918.50. హైదరాబాద్‌లో రూ. 955.00, విజయవాడలో రూ. 927 చొప్పున ఉంది. కాగా, ఆగస్టు 30, 2023 తర్వాత డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధరలో ఎలాంటి మార్పు లేదు. ఆగస్టు 29న ప్రభుత్వం డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధరను రూ.200 తగ్గించింది.

## 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్..

న్యూ డిల్లీ ఫిబ్రవరి 1 (ఎక్స్ ప్రెస్ న్యూ స్):ఎన్నికల ఏడాది సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మధ్యతరగతి వర్గాలపై వరాల జల్లు కురిపించారు. దేశంలో సౌరశక్తిని ప్రోత్సహిస్తామని చెప్పిన ఆమె..

ఖరీదుగా మారిన విద్యుత్ సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు వెల్లడించారు. దేశంలోని కోటి ఇళ్లకు సోలార్ సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. అంతే కాకుండా ప్రతి నెలా 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామని స్పష్టం చేశారు. రూఫ్ టాప్ సోలార్ పథకం కింద లబ్ధిదారులకు ఈ మేరకు సహాయం చేస్తామని ప్రకటించారు. దేశంలో విద్యుత్ సమస్యను ఎదుర్కోవడానికి ఇది చాలా సహాయపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పథకం ద్వారా గృహ వినియోగదారులకు ఏటా రూ. 15వేల నుంచి రూ.18 వేల వరకు ఆదా అవుతుందని నిర్మలా సీతారామన్ తెలిపారు.

దేశంలో మరిన్ని వైద్య కళాశాలలకు అనుమతి ఇస్తున్నామని కేంద్ర మంత్రి తెలిపారు. ఆశా వర్కర్లందరికీ ఆయుష్మాన్ భారత్ అమలు చేస్తామని హామీ ఇచ్చారు. పశ్చిమ ఆసియా కారిడార్ ప్రపంచ ఆర్థిక వ్యవస్థకి గేమ్ ఛేంజర్‌గా మారిందని నిర్మలా సీతారామన్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా ద్రవ్యోల్బణం, వడ్డీ రేట్లు బాగా పెరుగుతున్నాయి. కానీ భారత్‌లో మాత్రం ద్రవ్యోల్బణం పెరుగుదలను కట్టడి చేశామని స్పష్టం చేశారు. వచ్చే ఐదేళ్లలో 2 కోట్ల ఇళు మంజూరు చేస్తాం. స్కిల్ ఇండియా మిషన్ 1.4 కోట్ల మంది యువతకు శిక్షణ ఇచ్చింది. 54 లక్షల మంది యువతకు నైపుణ్యం కల్పించింది. 3 వేల కొత్త ఐటీఐలను స్థాపించింది. పెద్ద సంఖ్యలో సంస్థాగత ఉన్నత విద్యాసంస్థలతో పాటు 390 విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేశాం. వచ్చే ఐదేళ్ల కాలం అభివృద్ధికి మారుపేరుగా భారత్ మారుతుంది.

## సీఎం రేవంత్ ఎన్నికల శంఖారావం.. నేడు ఇంద్రవెల్లి పోరుగడ్డపై బహిరంగ సభ..

హైదరాబాద్, ఫిబ్రవరి 1: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదిలాబాద్ జిల్లా నుండే పర్యటనకు శ్రీకారం చుట్టనున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి హోదాలో అదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి నుండి ఎన్నికల శంఖారావం పూరించనున్నారు. ఈ మేరకు జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క, ఎమ్మెల్యే వెడమ బొజ్జు, బహిరంగ సభ ఇన్చార్జ్ పటేల్ రమేష్ రెడ్డి ఏర్పాట్లు పూర్తి చేశారు. తొలి బహిరంగ సభ విజయవంతం చేయడానికి లక్ష మందినీ సమీకరించేందుకు కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు బహిరంగ సభ ఏర్పాట్లపై కీలక బాధ్యతలు తీసుకున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో సీఎం తొలి బహిరంగ సభ నేపథ్యంలో పోలీస్ యంత్రాంగం అసాధారణ రీతిలో బందోబస్తు ఏర్పాట్లు చేస్తోంది.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2న మధ్యాహ్నం 12:20 గంటలకు బేగంపేట్ ఎయిర్ పోర్ట్ నుండి బయలుదేరి నేరుగా ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ చేరుకుంటారు. 1.35 గంటలకు కిస్లాపూర్ నుండి రోడ్డు మార్గం గుండా నేరుగా నాగోబా ఆలయానికి చేరుకుని పూజలు నిర్వహిస్తారు. 1.45 గంటల నుండి 2.15 వరకు నాగోబా ఆలయ గోపురం పనులు ప్రారంభించి ఆ తర్వాత అక్కడే ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. ఆ తర్వాత మధ్యాహ్నం 2.15 నుండి 3.15 వరకు సీఎం నాగోబా దర్బార్ హాల్లో అభివృద్ధి పనులను సందర్శిస్తారు. అనంతరం రోడ్డు మార్గం గుండా 3.30 గంటలకు చారిత్రక పోరుగడ్డ ఇంద్రవెల్లికి బయలుదేరి అక్కడ అమరవీరుల స్తూపనీ వద్ద నివాళు లర్పించి ఒక ఎకరం స్థలంలో 93 లక్షల వ్యయంతో స్మృతి వనానికి శంకుస్థాపన గావిస్తారు. ఆ తర్వాత సీఎం అక్కడే తొలి బహిరంగ సభలో ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. సాయంత్రం 4:55 గంటలకు తిరిగి హైదరాబాద్ కు బయలుదేరి వెళ్తారు.

## మధ్యంతర బడ్జెట్‌ను స్వాగతించిన ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్ 2024-25 ఆశాజనకంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ కితాబిచ్చారు. కేంద్ర బడ్జెట్ మెరుగ్గా ఉందని స్వాగతిస్తూ ఎన్నో ఉపాధి అవకాశాలకు ఇది ఊతమిస్తుందని స్వాగతించారు. వృద్ధి ఆధారిత బడ్జెట్ అని వ్యాఖ్యానించారు. పేద, అణగారిన వర్గాలు, గ్రామీణ, మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలకు ఈ బడ్జెట్ అద్దం పడుతున్నదని ప్రధాని పేర్కొన్నారు. ఈ బడ్జెట్‌లో రైతుల మేలు కోసం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. ఇన్‌కం ట్యాక్స్ రెమిషన్ స్కీమ్‌తో మధ్యతరగతికి చెందిన కోటి మందికి భారీ ఊరట లభిస్తుందని అన్నారు.

ఇక భారత్‌ను 2047 నాటికి వికసిత భారత్‌గా తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం పనిచేస్తోందని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు నరేంద్ర మోదీ సర్కార్ చిట్ట చివరి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆమె పార్లమెంట్‌లో మాట్లాడుతూ.. దేశ ప్రజల సగటు ఆదాయం 50 శాతం పెరిగిందని అన్నారు. గడిచిన పదేళ్లలో మహిళల సాధికారత పెరిగిందన్నారు. ట్రిపుల్ తలాక్‌ను చట్టరీత్యా నేరం చేశామన్నారు. ప్రభుత్వ స్కీమ్ కింద 70 శాతం మంది మహిళలకు ఇండ్లు అందజేసినట్లు చెప్పారు.

## మేడారం వచ్చే భక్తులకు ఏటూరు నాగారం పర్యావరణ రుసుము మినహాయింపు-మంత్రి కొండా సురేఖ వెల్లడి

హైదరాబాద్ ఫిబ్రవరి 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );త్వరలో జరగనున్న మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోంది. దీనిలో భాగంగా జాతర ముగిసే వరకు అక్కడ అటవీశాఖ వసూలు చేస్తున్న పర్యావరణ రుసుమును నిలిపివేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ సూచన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయం తక్షణం అమల్లోకి వస్తుందని మంత్రి తెలిపారు. ఫిబ్రవరి 2 నుంచి 29 దాకా పర్యావరణ రుసుము (ఎన్విరాన్ మెంట్ ఇంపాక్ట్ ఫీజు) వసూలు నిలిపివేస్తున్నట్లు అటవీ శాఖ తెలిపింది.



చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో జాతరకు వచ్చే వాహనాలు, రద్దీ నియంత్రణ కూడా కొంత మేరకు సులువు అయ్యే అవకాశం ఉంది. ఇందుకోసం ములుగు జిల్లా అటవీ అధికారి తక్షణ చర్యలు తీసుకోవాలని ఉత్తర్వుల్లో తెలిపారు. ఏటూరు నాగారం అభయారణ్యం పరిధిలో పస్రా, తాడ్వాయి, ఏటూరు నాగారంల నుంచి వచ్చే వాహనాల నుంచి నామమాత్రపు పర్యావరణ రుసుమును ఇప్పటిదాకా అటవీ శాఖ వసూలు చేస్తోంది. ఇలా వచ్చే ఆదాయంలో అటవీ ప్రాంతాల రక్షణకు, ప్లాస్టిక్ ను తొలగించేందుకు, వన్యప్రాణుల రక్షణకు అటవీ శాఖ వినియోగిస్తోంది. అయితే వివిధ వర్గాల నుంచి విజ్ఞప్తి మేరకు జాతర ముగిసే దాకా ఈ ఫీజు వసూలు నిలిపివేస్తున్నారు. జాతరకు వచ్చే భక్తులు అటవీ ప్రాంతాన్ని వీలైనంత పరిశుభ్రంగా ఉంచాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని అటవీశాఖ కోరింది.

## రాష్ట్ర అభివృద్ధికి అండగా ఉంటాం : పాండియన్

హైదరాబాద్, ఫిబ్రవరి 1: రాష్ట్ర అభివృద్ధికి అండగా ఉంటామని న్యూ డెవలప్‌మెంట్ బ్యాంకు డైరెక్టర్ జనరల్ పాండియన్ అన్నారు. గురువారం డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డితో సమావేశం అయ్యారు.

ఈ సందర్భంగా ముఖ్య మంత్రి మాట్లాడుతూ హైదరాబాద్‌లో మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు చేపట్టనున్నట్లు తెలిపారు. మూసీ రివర్ ఫ్రంట్ ఏరియాను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధికి ప్రణాళికలు వేసినట్లు పేర్కొన్నారు.

నదిని సంరక్షిస్తూ స్థానికులకు ఎక్కువ ప్రయోజనముండే విధంగా ఈ ప్రాజెక్టును మరింత అత్యుత్తమంగా తీర్చిదిద్దాతమని సీఎం చెప్పారు. పర్యావరణాన్ని కాపాడుతూ, కాలుష్య రహితంగా, సహజ వనరులకు విఘాతం కలగకుండా అభివృద్ధి చేస్తామని సీఎం అన్నారు. సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే హైదరాబాద్‌లోని రెండవ దశలో చేపట్టే మెట్రో రైల్ ప్రాజెక్ట్ కు, రాష్ట్రములో శిక్షణ, సాంకేతిక నైపుణ్యాలు అందించే శిక్షణ సంస్థలు ఏర్పాటు కు సహకరించాలన్నారు.

### బడ్జెట్‌లో వివిధ శాఖలు.. పథకాలకు కేటాయింపుల ఇలా..

మౌలిక వసతుల రంగానికి రూ. 11.11లక్షల కోట్లు
రక్షణశాఖకు రూ. 6.2లక్షల కోట్లు
రైల్వేశాఖకు రూ. 2.55లక్షల కోట్లు
హోంశాఖకు రూ. 2.03లక్షల కోట్లు
వ్యవసాయం, రైతుల సంక్షేమానికి రూ. 1.27లక్షల కోట్లు
గ్రామీణాభివృద్ధి శాఖకు రూ. 1.77లక్షల కోట్లు
ఉపరితల రవాణా, జాతీయ రహదారుల నిర్మాణానికి రూ. 2.78లక్షలకోట్లు
ఆహారం, ప్రజాపంపిణీ వ్యవస్థకు రూ. 2.13లక్షల కోట్లు
రసాయనాలు, ఎరువుల కోసం రూ. 1.68లక్షలకోట్లు
కమ్యూనికేషన్ రంగానికి రూ. 1.37లక్షలకోట్లు
గ్రామీణ ఉపాధి హామీ పథకానికి రూ. 86వేలకోట్లు
ఆయుష్మాన్ భారత్ పథకానికి రూ. 7500కోట్లు
పారిశ్రామిక ప్రోత్సాహకాలకు రూ. 6,200కోట్లు
సెమీ కండక్టర్లు, డిస్‌ప్లే ఎకో వ్యవస్థల తయారీకి రూ. 6,903కోట్లు
సోలార్ విద్యుత్ గ్రిడ్‌కు రూ. 8500కోట్లు
గ్రీన్ హైడ్రోజన్‌కు రూ. 600కోటు

**నేటి కందం- నేటికి అందం**

నేటి దినమ్మును-మదిలో-
మాటికి మాటికి దలచెద మహితోన్నతమౌ
పీటీఐ సంస్థాపన
దీటుగ నొనరింపబడిన దినరాజముగన్

(2-2-1949 ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా సిటిఐ స్థాపించబడిన రోజు)



-రాధశ్రీ
సెల్:9494481210

# చెన్నైలో కేఐవైజీ 2023 విజేతలకు ట్రోఫీ అందజేసిన శ్రీ అనురాగ్ సింగ్ ఠాకూర్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:బుధవారం చెన్నైలో జరిగిన ఖేలో ఇండియా యూత్ గేమ్స్ 2023 ముగింపు కార్యక్రమంలో విజేతలకు కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడలు, సమాచార, ప్రసార శాఖ మంత్రి శ్రీ అనురాగ్ సింగ్ ఠాకూర్ ట్రోఫీలను అందజేశారు.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శ్రీ అనురాగ్ సింగ్ ఠాకూర్ మాట్లాడిన శ్రీ ఠాకూర్ యువత శక్తిని సద్వినియోగం చేసుకోవడానికి, వారి ప్రతిభను వెలికి తీయడానికి ప్రధానమంత్రి ఆశించిన ఖేలో ఇండియా గేమ్స్ కు రూపకల్పన చేశారని అన్నారు. యువతకు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు.

" యువతకు ప్రధాని నిరంతరం సహకారం అందిస్తున్నారు.రామ మందిర ప్రతిష్ట కు ముందు చేపట్టిన 11 రోజుల అనుష్ఠాన్ (స్వీయ తపస్సు) సమయంలో తమిళనాడు లో ఖేలో ఇండియా యూత్ గేమ్స్ ప్రారంభోత్సవానికి, అదే సమయంలో యువజన కార్యక్రమాల కోసం నాసిక్ ను సందర్శించడం ద్వారా ప్రధాని యువతను ప్రోత్సహించారు. టోర్నమెంట్ ప్రారంభానికి ముందు, , తర్వాత అథ్లెట్ల తో ప్రధాని స్వయంగా మాట్లాడి వారిలో ఆత్మ విశ్వాసం పెంపొందించారు" అని శ్రీ ఠాకూర్ తెలిపారు.

మహారాష్ట్ర మొత్తం 158 పతకాలతో (57 స్వర్ణాలు, 48 రజతాలు, 53 కాంస్యాలు) అగ్ర స్థానంలో నిలిచింది. 98 పతకాలు (38 స్వర్ణాలు, 21 రజతాలు, 39 కాంస్యాలు) తో తమిళనాడు ద్వితీయ స్థానం , 103 పతకాలు (35 స్వర్ణాలు, 22 రజతాలు, 46 కాంస్యాలు) సాధించి హర్యానా 3వ స్థానంలో నిలిచాయి.

ఈ క్రీడల్లో అథ్లెట్లు, టెక్నికల్ అధికారులు, వాలంటీర్లు సహా మొత్తం 7234 మంది పాల్గొన్నారు.

ప్రతి ఖేలో ఇండియా యూత్ గేమ్స్ తో దేశంలో క్రీడల స్థాయి పెరిగిందని శ్రీ ఠాకూర్ పేర్కొన్నారు. 36 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన 4454 మంది యువ అథ్లెట్లు 26 పోటీ క్రీడల్లో పాల్గొన్నారని ఆయన తెలిపారు. ప్రతి అథ్లెటిక్ ఉత్సాహం , అచంచలమైన క్రీడా స్ఫూర్తితో పోరాడారని ఆయన అన్నారు. . 2307 మంది పురుష అథ్లెట్లు, 2147 మంది మహిళా అథ్లెట్లు ఈ క్రీడల్లో పాల్గొని పోటీ పడ్డారు.

ప్రపంచంలోనే భారత్ తదుపరి స్పోర్ట్స్ సూపర్ పవర్ గా అవతరిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ ఆశిస్తున్నారని తెలిపిన శ్రీ ఠాకూర్ దేశంలో క్రీడా పర్యావరణ వ్యవస్థ రోజురోజుకూ అభివృద్ధి చెందుతున్నదని తెలిపారు.

ఈ గేమ్స్ లో మొత్తం 30 మీట్ రికార్డులు, నేషనల్ యూత్ రికార్డులు నమోదు అయ్యాయి. అథ్లెటిక్స్ లో 8, వెయిట్ లిఫ్టింగ్ లో 22 రికార్డులు నమోదయ్యాయి. రు. హరియాణాకు చెందిన అథ్లెట్లు 7 రికార్డులు సృష్టించారు. . మహారాష్ట్రకు చెందిన అథ్లెట్లు 6 రికార్డులు నెలకొల్పారు.

హర్యానాకు చెందిన సంజన 75 కేజీల వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో 5 వ్యక్తిగత రికార్డులు నమోదు చేసింది. తమిళనాడుకు చెందిన కీర్తన 81 కేజీల వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో 35 వ్యక్తిగత రికార్డులు నమోదు చేసింది. 49 కేజీల వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో మహారాష్ట్రకు చెందిన ఆర్తి తత్ గుని 3 వ్యక్తిగత రికార్డులు నమోదు చేసింది.

తెలంగాణకు చెందిన స్విమ్మర్ వ్రితీ అగర్వాల్ 200 మీటర్ల బటర్ ఫ్లై, 1500 మీటర్ల ఫ్రీస్టైల్, 800 మీటర్ల ఫ్రీస్టైల్, 400 మీటర్ల ఫ్రీస్టైల్, 200 మీటర్ల ఫ్రీస్టైల్ మొత్తం 5 బంగారు పతకాలు సాధించి క్రీడల్లో అత్యుత్తమ అథ్లెట్లలో ఒకరిగా గుర్తింపు పొందింది.

సాధారణ నేపథ్యం నుంచి వచ్చిన అథ్లెట్లు జాతీయ పోటీల్లో పోటీ పడడం ఖేలో ఇండియా గేమ్స్ లో అత్యంత ఆకర్షణీయమైన అంశాల్లో ఒకటి . 49 కేజీల వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో అస్సాంకు చెందిన పంచమి సోనోవాల్ మూడు జాతీయ యూత్ రికార్డులను బద్దలు కొట్టింది. ఆమె అస్సాంలో టీ అమ్మే వ్యక్తి కుమార్తె.

దేశంలో కొన్ని చిన్న పట్టణాల్లో మౌలిక సదుపాయాలు లేవని పేర్కొన్న శ్రీ ఠాకూర్ ఇకపై ఈ ప్రాంతాల్లో సాయ్ అవసరమైన సౌకర్యాలు కల్పిస్తుందని హామీ ఇచ్చారు. బీహార్ కు చెందిన దుర్గా సింగ్ 1500 మీటర్ల పరుగు పందెం రికార్డును బద్దలు కొట్టింది. బీహార్ లోని గోపాల్ గంజ్ జిల్లాలో మారుమూల గ్రామమైన బెల్వా ఠాకూరాయ్ లోని పొలాల చుట్టూ విశాలమైన ఖాళీ ప్రదేశాల్లో ఆమె పరిగెత్తేది. తక్కువ క్రీడా నేపథ్యం ఉన్న ప్రాంతంలో గోధుమ రైతు అయిన దుర్గ తండ్రి శంభు శరణ్ సింగ్ ఆమెను ప్రోత్సహించారు.

మారుమూల ఒడిశా గ్రామంలో ఒక పేద కుటుంబానికి చెందిన వెయిట్ లిఫ్టర్ జ్యోష్న సబర్ జాతీయ రికార్డును బద్దలు కొట్టింది. ఒక చిన్న రైతు తండ్రి , గృహిణిగా ఉన్న తల్లి ప్రోత్సాహంతో 15 సంవత్సరాల జ్యోష్న భారతదేశపు ప్రముఖ జూనియర్ వెయిట్ లిఫ్టర్లలో ఒకరిగా ఎదిగింది. గతేడాది అల్బేనియాలో జరిగిన ప్రపంచ యూత్ చాంపియన్ షిప్ లో కాంస్య పతకం సాధించిన జ్యోష్న 40 కేజీల విభాగంలో స్వర్ణ పతకం సాధించే క్రమంలో జాతీయ స్నాచ్ రికార్డును బద్దలు కొట్టింది.

ఖేలో ఇండియా యూత్ గేమ్స్ 2023 లో 23 మంది ప్రముఖ అంతర్జాతీయ క్రీడాకారులు పాల్గొన్నారు. ఆర్చరీలో అదితి గోపీచంద్ స్వామి, వెయిట్ లిఫ్టింగ్ లో ఎల్ ధనుష్ లాంటి క్రీడాకారులు పాల్గొన్నారు.గత ఏడాది జరిగిన హాంగ్జో ఆసియా క్రీడల్లో అదితి ఒక స్వర్ణం సహా రెండు పతకాలు సాధించింది. , తమిళనాడుకు చెందిన ధనుష్ గత ఏడాది అల్బేనియాలోని డ్యూరెస్లో జరిగిన ఐడబ్ల్యూఎఫ్ వరల్డ్ యూత్ ఛాంపియన్ చిప్ పోటీల్లో కాంస్య పతకం సాధించాడు.

గత 13 రోజులుగా తమిళనాడులో జరిగిన ఖేలో ఇండియా యూత్ గేమ్స్ విజయం సాధించడం పట్ల శ్రీ ఠాకూర్ హర్షం వ్యక్తం చేశారు. యువత ప్రతిభకు, అంకితభావానికి, అచంచల స్ఫూర్తికి ఈ క్రీడలు నిదర్శనం. అథ్లెటిక్ పరాక్రమం, క్రీడాస్ఫూర్తి, స్నేహశీలతకు అద్దం పట్టే విధంగా ఖేలో ఇండియా యూత్ గేమ్స్ జరిగాయి అని మంత్రి పేర్కొన్నారు.

బుధవారం జరిగిన ఖేలో ఇండియా యూత్ గేమ్స్ ముగింపు కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు (సెంట్రల్ చెన్నై) శ్రీ దయానిధి మారన్, తమిళనాడు యువజన సంక్షేమం మరియు క్రీడల అభివృద్ధి మంత్రి శ్రీ ఉదయనిధి స్టాలిన్ కూడా పాల్గొన్నారు.

# తమతో పొత్తు కోరుకుంటే సీపీఎంతో కాంగ్రెస్ కటీఫ్ చెప్పాలి

**-పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ**

కోల్‌కతా ఫిబ్రవరి 1: (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఇండియా కూటమి లోలుకలుకలు ఇప్పట్లో సమసిపోయేలా కనిపించట్లేదు. ఇటీవలే కూటమి కీలక నేత బిహార్ సీఎం నితీశ్ కుమార్ ఎన్డీఏ తో జట్టుకట్టారు. ఈ సమయంలో పశ్చిమ బెంగాల్ సీఎం మమత బెనర్జీకామెంట్స్ కాంగ్రెస్ పార్టీని ఆందోళనకు గురయ్యేలా చేస్తోంది. మాల్దాలో బుధవారం జరిగిన ఓ కార్యక్రమంలో దీదీ మాట్లాడుతూ.. తమతో పొత్తు కోరుకుంటే సీపీఎంతో కాంగ్రెస్ కటీఫ్ చెప్పాలని స్పష్టం చేశారు. సీట్ల సర్దుబాటు చర్చల క్రమంలో తాను కాంగ్రెస్‌కు 2 సీట్లు ఇవ్వాలని చూస్తే తిరస్కరించారని, ఇప్పుడు ఒక్క సీటు కూడా ఇచ్చేది లేదని తెలిపారు.

"గతంలో పలు సందర్భాల్లో సీపీఎం నాపై భౌతిక దాడి చేసింది. నన్ను నిర్దాక్షిణ్యంగా కొట్టారు. శ్రేయోభిలాషుల ఆశీస్సుల వల్లే నేను బతికాను. వామపక్షాలను ఎప్పటికీ క్షమించలేను, సీపీఎంను అసలే క్షమించను. సీపీఎంతో ఉన్నవాళ్లు బీజేపీతో కూడా ఉండొచ్చు. కాంగ్రెస్‌కు రెండు పార్లమెంటు స్థానాలు ఇచ్చి గెలిపించుకుంటానంటే వారు ఎక్కువ స్థానాలు కోరుకున్నారని, లెఫ్ట్ పార్టీలతో జట్టు కడితే ఒక్క సీటు కూడా ఇవ్వబోనని గతంలోనే చెప్పాను''అని ఆమె అన్నారు. తృణమూల్‌తో పొత్తు ఉండదని సీపీఎం గతంలోనే తేల్చి చెప్పింది. 2023 జూన్‌లో సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మాట్లాడుతూ.. 'టీఎంసీ, సీపీఎం కలవడం జరగదు. బెంగాల్‌లో వామపక్షాలు, కాంగ్రెస్ పార్టీలు బీజేపీ, టీఎంసీలకు వ్యతిరేకంగా పోరాడే సెక్యులర్ పార్టీలుగా ఉంటాయి' అని ఆయన అన్నారు.సీట్ల పంపకం విషయంలో కాంగ్రెస్‌తో అమీతుమీకి సిద్ధమైన ప్రాంతీయ పార్టీల్లో టీఎంసీ ఒకటి. కూటమి ఒప్పందాలకు విరుద్ధంగా ఆప్ నేత పంజాబ్ సీఎం భగవంత్ మాన్ రాష్ట్రంలోని మొత్తం 13 లోక్‌సభ స్థానాల్లో పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఉత్తరప్రదేశ్‌లో సీట్ల పంపకాల కోసం చర్చలు జరుగుతుండగా సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ 16 మంది అభ్యర్థులను ప్రకటించారు. కాంగ్రెస్ నుంచి తమకు ఎలాంటి సర్టిఫికెట్ అవసరం లేదని ఆయన నొక్కి చెప్పారు. ఇలా ఇండియా కూటమిలోని నేతలు తోచిన దారిలో వెళ్తుండటం రానున్న ఎన్నికల్లో ప్రభావం చూపిస్తుందని నిపుణులు అంటున్నారు. ఒక వైపు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర పశ్చిమ బెంగాల్‌లో జరుగుతుండగా మరో వైపు దీదీ మాటలు రాజకీయాల్లో హీట్ పుట్టిస్తున్నాయి.

# ఆ మంత్రుల పనితీరుపై సీఎం జగన్ ఆగ్రహం!

అమరావతి ఫిబ్రవరి 1: (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ఏపీలో మరికొన్ని రోజుల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కీలక నేతల వలసల పర్వం కొనసాగుతుంది. ఆయా పార్టీలలో ఉండి అసంతృప్తి వ్యక్తం చేస్తున్న నేతలు క్రమంగా ఇతర పార్టీల వైపు మొగ్గుచూపుతున్నారు. ఈ క్రమంలోనే అధికార పార్టీ నేత సీఎం జగన్ గెలుపే లక్ష్యంగా అభ్యర్థులను ఖరారు చేస్తున్నారు. ఇప్పటికే టీడీపీ నేత కేశినేని నాని వైసీపీలో చేరగా..ప్రస్తుతం అమరావతి ప్రాంతానికి చెందిన టీడీపీ మాజీ మంత్రి వైసీపీలో చేరేందుకు సిద్ధమయ్యారు.ఈ నేపథ్యంలోనే టీడీపీ మాజీ మంత్రి రావెల కిషోర్ బాబు సీఎం జగన్ క్యాంపు కార్యాలయానికి వచ్చి ఆయనను కలిశారు. ఆ క్రమంలో కీలక అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో మరికొన్ని రోజుల్లో రావెల చేరిక దాదాపు ఫైనల్ కానున్నట్లు తెలుస్తోంది. అయితే కేబినెట్ అజెండా ముగిసిన తర్వాత మంత్రులతో సీఎం జగన్ రాజకీయ అంశాలపై చర్చించారు.స్థానచలనం పొందిన మంత్రులు జనంతో మమేకం కావాలని సీఎం వారికి ఆదేశించారు. దీంతో పాటు ఒకరిద్దరు మంత్రుల పనితీరు గురించి జగన్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. వారిని ఇతర మంత్రుల పనితీరుతో పోల్చి చూపించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఎన్నికలనాటికైనా వారి పనితీరు మార్చుకోవాలని సీఎం హితవు పలికారని తెలిసింది. అంతేకాదు సీట్లు మార్పు విషయంలో ప్రతిపక్షాలు చేస్తున్న వ్యాఖ్యలను ధీటుగా తిప్పికొట్టాలని జగన్ వారికి సూచించారు. మరోవైపు వైసీపీలో ఉన్న అసంతృప్తి నేతలు టీడీపీలో చేరుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఉమ్మడి చిత్తూరు జిల్లా సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, ఆయన తనయుడు నారాయణ వనం, జడ్పీటీసీ సభ్యులు కోనేటి సుమన్ కుమార్ లోకేష్‌తో భేటీ అయ్యారు. వచ్చే ఎన్నికల్లో సత్యవేడులో టీడీపీ విజయానికి కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. వైసీపీలో మనోవేదన తట్టుకోలేక టీడీపీలో ఏమి ఆశించకుండా చేరినట్లు వారు వెల్లడించారు.

# ఏపీ క్యాబినేట్ కీలక నిర్ణయాలు..

## -6,100 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ జారీకి గ్రీన్ సిగ్రల్

అమరావతి ఫిబ్రవరి 1: (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఆంధ్రప్రదేశ్ కేబినెట్ కీలక అంశాలకు ఆమోదం తెలిపింది. బుధవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అధ్యక్షతన సచివాలయంలో జరిగిన మంత్రి వర్గ సమావేశం కీలక నిర్ణయాలు తీసుకుంది. వీటిలో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీకి ఆమోదం తెలిపింది. 6,100 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ జారీకి గ్రీన్ సిగ్రల్ ఇచ్చింది. వీరికి రెండేళ్ల పాటు గౌరవ వేతనం ఇచ్చేలా అప్రెంటిస్ విధానానికి ఆమోద ముద్ర తెలిపింది.పాఠశాల విద్యాశాఖలో ఇతర ఖాళీలను పదోన్నతి, బదిలీల ద్వారా భర్తీ చేయాలని నిర్ణయించింది. అన్ని విశ్వవిద్యాలయాల్లోని బోధనేతర సిబ్బంది ఉద్యోగ విరమణ వయసును 62 ఏళ్లకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి కుటుంబ భద్రతకు ఏర్పాటు చేసే స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్‌లో 25 మంది హెడ్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీతో పాటు అటవీశాఖలో ఖాళీగా ఉన్న 689 పోస్టులు, ఏపీ పబ్లిక్ సర్వీసులు నియామక, నియంత్రణ చట్ట సవరణకు మంత్రి వర్గం ఆమోదం తెలిపింది .డిస్కంలకు రూ.1500 కోట్ల రుణం తీసుకునేందుకు బ్యాంకు హామీకి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. న్యాయవాదుల సంక్షేమ()చట్ట సవరణ, రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి ఆమోదం పొందిన సౌర పవన విద్యుత్ ప్రాజెక్టులకు పచ్చ జెండా ఊపింది. డిజిటల్ ఇన్‌ఫ్రాకంపెనీని రద్దు చేస్తూ మరో కీలక నిర్ణయం తీసుకుంది.ఏపీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లెజిస్లేచర్ స్టడీస్ అండ్ ట్రైనింగ్ సంస్థ ఏర్పాటుకు ఓకే చెప్పింది. అసైన్డ్ భూముల మార్పిడి నిషేధ చట్ట సవరణ బిల్లుకు అంగీకారం తెలిపింది. ఎమ్మెల్యేకు ఇళ్ల స్థలాల అంశాలపై చర్చించేందుకు సీఎం సుముఖత వ్యక్తం చేయకపోవడంతో ఆ అంశం వాయిదా పడింది.

# ప్రాచీన పద్ధతిలో సేంద్రియ వ్యవసాయంతో ఆరోగ్యకరమైన నవ సమాజ నిర్మిద్దాం

## – ప్రభుత్వ విప్పు ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య పిలుపు






ఆలేరు ఫిబ్రవరి 1: (ఎక్స్ ప్రెస్ న్యూ స్);సేంద్రియ వ్యవసాయం ప్రాచీన పద్ధతిలో రైతులతో చేయించి ఆరోగ్యకరమైన నవ సమాజ నిర్మించాలని ప్రభుత్వ విప్పు ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య పిలుపునిచ్చారు. ఆలేరు నియోజకవర్గం వంగపల్లి రైతు వేదికలో రైతు సంక్షేమ సేవా సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగ బీర్ల ఐలయ్య విచ్చేసి ప్రసంగించారు. ప్రతి నియోజకవర్గంలో రైతులు సేంద్రియ వ్యవసాయం చేయాలని రసాయనిక వ్యవసాయానికి స్వస్తి పలికి గో ఆధార్ వ్యవసాయం ఫస్ట్ సంపద పెంచుకొని చేయాలని చుచించారు. ప్రతి ఊర్లో వన సంరక్షణ గురించి పండ్ల చెట్లను పెంచాలని భూమి సారవము తగ్గిపోయింది కాబట్టి భూమిని సారవంతం చేయాలని మంచి ఆరోగ్యకరమైన పూర్వికులు ఏ పంటలు పండించారన్నారు. సేంద్రియ వ్యవసాయం ప్రాచీన పద్ధతిలో పంటలకు ప్రోత్సహిస్తూ పండించాలని సమావేశం లో పాల్గొన్న వక్తలు పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో రైతు సంక్షేమ సేవా సంఘం రైతులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తామని రైతు సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమం లో సీనియర్ పాత్రికేయులు పాశం యాదగిరి , కే మహేందర్ నాయక్, జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి ఎబినైజర్, శ్రీశైలం కురుమ, వంగాల అశోక్ గౌడ్, బి ఆంజనేయులు, మద్ది ఆగమయ్య, బి విశ్వనాథ్, ఆర్ పద్మ, ఎన్ బాలరాజ్ యాదవ్, డాక్టర్ డానియల్ మరియు నియోజకవర్గంలోని సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసిలు ప్రజా ప్రతినిధులు ప్రజా ప్రతినిధులు అన్నదాత రైతులు కూడా అధిక సంఖ్యలో పాల్గొని సేంద్రియ వ్యవసాయానీ ప్రోత్స హించాలని ముక్త కటమ్ తో నినదించారు

# పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలకు రాష్ట్ర వ్యాప్తంగా ఎనిమిది సీట్లు కేటాయించాలి

## - బీసీ సేన రాష్ట్ర అధ్యక్షుడు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ డిమాండ్



నారాయణపేట ఫిబ్రవరి 1: (ఎక్స్ ప్రెస్ న్యూ స్); త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలకు రాష్ట్ర వ్యాప్తంగా ఎనిమిది సీట్లు కేటాయించాలని బీసీ సేన రాష్ట్ర అధ్యక్షుడు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ డిమాండ్ చేసారు.కోస్గి పట్టణంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో బీసీ సేన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 60% ఉన్నటువంటి బీసీలకు రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు ఎనిమిది స్థానాలు కేటాయించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. 2019ఎలక్షన్లో మహబూబ్నగర్ పార్లమెంట్ స్థానానికి వలస వచ్చినటువంటి డీకే అరుణకు ఎంపీ సీటు కేటాయించి ఎన్నో రోజుల నుండి బిజెపి పార్టీకి సేవ చేసిన బీసీ సామాజిక వర్గానికి చెందిన బండారు శాంతి కుమార్ కు అన్యాయం చేశారన్నారు . రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్నగర్ పార్లమెంటు స్థానాన్ని ఒక బీసీ అయినటువంటి శాంతి కుమార్ కు బిజెపి పార్టీ సీటు కేటాయించాలని డిమాండ్ చేశారు. 2023 లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పార్టీ అధికారంలోకి వస్తే బీసీ ముఖ్యమంత్రి అని తెరపైకి తెచ్చారు ఆ యొక్క నిర్ణయం తీసుకున్నందుకు స్వాగతిస్తూ బీసీ సంఘాల తరఫున ముక్తకంఠంతో మద్దతు తెలియజేశాం ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలకు ఎనిమిది స్థానాలు కేటాయించాలని బిజెపి పార్టీని డిమాండ్ చేసారు. అసలు బండారం ఇప్పుడు బయట పడుతుందని ఓటు బ్యాంకు కోసం బీసీ ముఖ్యమంత్రి అని తెరపైకి తెచ్చారా బీసీల మీద ప్రేమతో తెచ్చారని అని తేలిపోతుందన్నారు. అంతేకాకుండా అన్ని పార్టీలు ఎటు కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ పార్టీలన్నీ ఎనిమిది పార్లమెంట్ స్థానాలు బీసీలకు కేటాయించాలన్నారు. ఇంత జనాభా కలిగినటువంటి బీసీలకు రాజ్యాధికారంలో మాత్రం అన్యాయం జరుగుతుందని బీసీలకు ఎంపీ స్థానాలు కేటాయించని ఎడల బీసీల ఆగ్రహానికి పార్టీలు గురికాక తప్పదని హెచ్చరించారు. అంతేకాకుండా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో కుల గణన చేపడతావున్నందుకు స్వాగతిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో నారాయణపేట జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు నర్సింలు యాదవ్ , భానుచందర్ బీసీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్, రమేష్ యాదవ్ ,చెన్నప్ప ,సంగమేశ్వర్, మహేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల పెండింగ్ చలాన్లు చెల్లింపు గడువును ఫిబ్రవరి 15 వరకు పొడిగింపు

హైదరాబాద్ ఫిబ్రవరి 1: (ఎక్స్ ప్రెస్ న్యూ స్);వాహనదారులకు గుడ్‌న్యూస్. రాష్ట్రంలో వాహనాల పెండింగ్ చలాన్లు చెల్లింపు గడువును ఫిబ్రవరి 15 వరకు ప్రభుత్వం పొడిగించింది. ప్రస్తుతం గడువు బుధవారంతో ముగియనున్న నేపథ్యంలో గడువును పెంచుతూ జీవో జారీ చేసింది. ప్రభుత్వం డిసెంబర్ 26 నుంచి పెండింగ్ చలాన్లపై రాయితీలను ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత సాంకేతిక సమస్యల నేపథ్యంలో మరో 15 రోజుల పాటు గడువును పొడిగించింది. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ చలాన్లు 3.59 కోట్లు ఉండగా.. దాదాపు 1.50 కోట్ల చలాన్లకుపైగా చెల్లింపులు జరిగాయి. పెండింగ్ ట్రాఫిక్ చలాన్ల రాయితీతో ప్రభుత్వానికి రూ.135 కోట్లకుపైగానే ఆదాయం సమకూరింది. టూ వీలర్స్, ఆటోల చలాన్లపై 80 శాతం, ఆర్టీసీ బస్సులకు 90 శాతం, ఇతర వాహనాలకు 60 శాతం రాయితీ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ-చలాన్ వెబ్‌సైట్, పేటీఎం ద్వారా చలాన్లు చెల్లించుకునేలా అవకాశమిచ్చారు.

# ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ మూసివేత..10రోజుల పాటు రోడ్డు మరమ్మత్తులు

అమరావతి, ఫిబ్రవరి 1:ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్‌ను ఇవాళ్టి నుంచి మూసివేయనున్నారు. బ్యారేజ్ రోడ్డు మరమ్మత్తుల నిమిత్తం వాహనాలు తిరగకుండా 10 రోజులు పాటు మూసివేసి ఉంచుతారు. ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ రోడ్డుపై 2 కోట్ల రూపాయలు ప్రతిపాదనలతో మరమ్మత్తు పనులు చేపట్టారు.

మరమ్మత్తు పనులు నిమిత్తం ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ రహదారి మూసివేస్తున్నట్టు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. బ్యారేజ్ పై నుంచి ప్రయాణించే ఆర్టీసీ బస్సులు, స్కూల్ బస్సుల యాజమాన్యాలు ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని సూచించారు.

ఇక, ఇవాళ్టి నుంచి ఈ నెల 10వ తేదీ వరకు మరమ్మత్తులు కొనసాగనుండగా.. అనంతరం యథావిధిగా రాకపోకలకు అనుమతి ఇవ్వనున్నారు. మరోవైపు.. ఈ పనులు నాణ్యత కలిగి త్వరితగతిన పూర్తి చేసేలా ఇరిగేషన్ అధికారులు పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. మొత్తంగా రాజమండ్రి రూరల్ మండలంలోని ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ మరమ్మత్తు పనుల నిమిత్తం 10 రోజుల పాటు మూతపడనుండగా.. ఇరిగేషన్ అధికారుల కోరిక మేరకు పోలీస్ అధికారుల ట్రాఫిక్ మళ్లింపుపై చర్యలు చేపట్టారు.. కాటన్ బ్యారేజ్ మీదుగా ప్రయాణాలు సాగించేవారు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు జిల్లా కలెక్టర్ కె. మాధవీలత.

# మల్లికార్జున స్వామివారిని దర్శించుకున్న నారా లోకేష్ దంపతులు



అమరావతి, ఫిబ్రవరి 1:టీడీపీ యువనేత నారా లోకేశ్ దంపతులు శ్రీశైల భ్రమరాంభికా మల్లికార్జునస్వామివారిని దర్శించుకున్నారు. తన కుటుంబ సభ్యులతో కలిసి ఆయన శ్రీశైలంకు వచ్చారు. కర్నూలు జిల్లా సున్నిపెంట హెలిప్యాడ్ కు చేరుకున్నారు.

ఈసందర్భంగా ఆయనకు మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, టీడీపీ నేతలు ఎన్ఎండీ ఫరూక్, బుడ్డా రాజశేఖర్ రెడ్డి, పలువురు టీడీపీ, జనసేన నేతలు ఘన స్వాగతం పలికారు. అనంతరం సున్నిపెంట నుంచి ఆయన శ్రీశైలంకు రోడ్డు మార్గంలో బయల్దేరారు. మార్గమధ్యంలో ఉన్న సాక్షి గణపతి స్వామిని ఆయన దర్శించుకున్నారు.

# ఇక ఎప్పటికీ ఎన్డీయే కూటమిలో కొనసాగుతా

**–బిహార్ సీఎం నితీష్ కుమార్**

బిహార్ ఫిబ్రవరి 1: (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ఇక ఎప్పటికీ ఎన్డీయే కూటమిలో కొనసాగుతూ రాష్ట్ర ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని బిహార్ సీఎం నితీష్ కుమార్ బుధవారం పేర్కొన్నారు. మహాకూటమి నుంచి బయటపడి బీజేపీ మద్దతుతో బిహార్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేసిన అనంతరం నితీష్ కుమార్ ఈ వ్యాఖ్యలు చేశారు. విపక్ష కూటమికి మరో పేరు ఎంచుకోవాలని తాను కోరినా ఇండియా పేరును ఖరారు చేశారని నితీష్ ఆరోపించారు.

ఇప్పటివరకూ లోక్‌సభ ఎన్నికల్లో ఏ పార్టీ ఎన్ని స్థానాల్లో పోటీ చేస్తుందని వారు నిర్ణయించుకోలేకపోయారని ఎద్దేవా చేశారు. దీంతో తాను విపక్ష కూటమిని వీడి గతంలో తన ప్రయాణం సాగించిన వారి పక్షానికి చేరుకున్నానని, ఇక ఇప్పటినుంచి ఎన్డీయే కూటమిలోనే ఎప్పటికీ కొనసాగుతామని స్పష్టం చేశారు. బిహార్ ప్రజల అభివృద్ధి కోసం పాటుపడతానని అన్నారు.నూతన ప్రభుత్వం ఫిబ్రవరి 10న రాష్ట్ర అసెంబ్లీలో విశ్వాస పరీక్షను ఎదుర్కొంటుందని చెప్పారు. మరోవైపు నితీష్ కుమార్ యూటర్న్ మాస్టర్ అని కాంగ్రెస్, ఆర్జేడీలు ఆరోపించాయి. నరేంద్ర మోదీ యూటర్న్ మాస్టర్ అనుకుంటే నితీష్ కుమార్ ఆయనను మించిపోయారని వ్యాఖ్యానించారు.

# తెలంగాణా రాష్ట్ర అకౌంటెంట్ జనరల్‌గా మాధవి

హైదరాబాద్, ఫిబ్రవరి 1: (ఎక్స్ ప్రెస్ న్యూ స్): తెలంగాణా రాష్ట్ర అకౌంటెంట్ జనరల్ (ఆడిట్ ) గా పీ. మాధవి నేడు భాధ్యతలు స్వీకరించారు. 2001 ఇండియన్ ఆడిట్, అకౌంట్ సర్వీస్ బ్యాచ్ కు చెందిన మాధవి ప్రస్తుతం కంప్ట్రోలర్ ఆడిట్ జనరల్ స్థాయి హోదాలో ఉన్నారు.గతంలో మహారాష్ట్ర ఏ.జీ. గా, చెన్నై రీజినల్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్ డైరెక్టరుగా, ఆడిట్ ప్రిన్సిపాల్ డైరెక్టరుగా గతంలో పనిచేశారు. కొలంబో,పోర్ట్ లూయిస్, ప్రపంచ ఆరోగ్య సంస్థ , యునిసెఫ్, న్యూ యార్క్ లోని జిఔఓఇఇఖ్ లోనూ ఆడిట్ లను నిర్వహించారు. పీ. మాధవి నేడు తెలంగాణా రాష్ట్ర అకౌంటెంట్ జనరల్ (ఆడిట్ ) గా భాధ్యత్రలు స్వీకరించిన సందర్భాగా ఆమెను పలువురు మర్యాదపూర్వకంగా అభినందించారు.

# సర్పంచ్ పదవికి మాత్రమే విరమణ.. ప్రజా సేవకు కాదు : కేటీఆర్

హైదరాబాద్, ఫిబ్రవరి 1:రాష్ట్రంలో సర్పంచుల పదవీకాలం నేటితో ముగియనుంది.

శుక్రవారం నుంచి రాష్ట్రంలోని 12,769 గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన అమలులోకి రానుంది.

ఈ క్రమంలో సర్పంచ్‌లు తమ పదవి నుంచి వైదొలగనున్న నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్విట్టర్ (ఎక్స్ ) ద్వారా స్పందించారు. ఇది సర్పంచ్ పదవికి మాత్రమే విరమణ తప్ప ప్రజాసేవకు కాదని అన్నారు.

ఐదేళ్ల కాలం తెలంగాణ ప్రజానీకానికి ఇతోధికంగా సేవచేసిన గ్రామ సర్పంచ్‌లు పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా వారికి కేటీఆర్ కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ గ్రామాల్లో నర్సరీలు, పల్లె ప్రకృతివనాలు, వైకుంఠ ధామాలు నెలకొల్పడంలో, దేశానికి ఆదర్శంగా నిలిపిన కృషిలో సర్పంచ్‌ల పాత్ర ఎనలేనిదని కొనియాడారు. వాళ్లు మరింతకాలం ప్రజాసేవలో ఉండాలని ఆశిస్తున్నానని అన్నారు.

# ఏపీ స్కూళ్లలో వచ్చే ఏడాది నుంచి ఐబీ సిలబస్



అమరావతి, ఫిబ్రవరి 1:ఏపీ లోని ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చే ఏడాది నుంచి అంతర్జాతీయ ఐబీ సిలబస్ ప్రవేశపెట్టేందుకు వీలుగా ప్రభుత్వం ఇవ్వాల చారిత్రక ఒప్పందం చేసుకుంది. ఐబీతో ఏపీ ప్రభుత్వ విద్యాశాఖ అధికారులు సీఎం జగన్ సమక్షంలో ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. దీంతో వచ్చే ఏడాది నుంచి ఒకటో తరగతి నుంచి ఇంటర్ వరకు క్రమంగా ఈ సిలబస్‌ను ప్రవేశపెట్టేందుకు ఐబీ ఏపీ ప్రభుత్వంతో కలిసి పని చేయనుంది.

ఏపీ స్కూళ్లలో అంతర్జాతీయ సిలబస్ ప్రవేశపెట్టడానికి ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్న ఐబీ డైరెక్టర్ జనరల్ ఓలీ పెక్కా చాలా సంతోషంగా ఉందన్నారు. ఏపీ ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందంపై తాము నిబద్ధతతో పనిచేస్తామని, విద్యద్వారా ఉత్తమ ప్రపంచాన్ని, శాంతియుత ప్రపంచాన్ని నిర్మించాలన్నది తమ లక్ష్యమని తెలిపారు. ఇంత పెద్దస్థాయిలో తమ సంస్థ భాగస్వామ్యం కావడం అన్నది కూడా ఇదే ప్రథమం అన్నారు.

రాబోయే తరాలకు నాణ్యమైన విద్యను అందించాలన్నదే తమ ఉద్దేశం అన్నారు. ఇతర దేశాలకు, ప్రాంతాలకు ఈ ఒప్పందం ఒక స్ఫూర్తి కావాలన్నారు. తొలుత ప్లే బేస్డ్ లెర్నింగ్ విధానంతో పిల్లల్లో ఆసక్తిని కలిగించేందుకు ఆర్ట్స్, సైన్స్, మ్యాథ్స్ తో పాటు మాతృ భాషల్లోనే కాకుండా పిల్లలు విదేశీ భాషలను నేర్చుకోవడంపైనా దృష్టిసారిస్తామని ఆయన తెలిపారు. దీనివల్ల కొత్త సామర్థ్యాలు వీరికి అలవడతాయన్నారు.

అనంతరం సీఎం జగన్ మాట్లాడుతూ . ఐబీని ప్రభుత్వ విద్యారంగంలో భాగస్వామ్యం చేయడం తమకు గొప్ప సంతృప్తి ఇస్తోందన్నారు. ఐబీతో భాగస్వామ్యం అత్యంత ముఖ్యమైనదని, ఒకటో తరగతి నుంచి పన్నెండో తరగతి వరకు ప్రభుత్వ స్కూళ్లను ఐబీతో ఏకీకృతం చేయడం సంతృప్తినిచ్చే కార్యక్రమమన్నారు. నాణ్యమైన విద్యను భవిష్యత్తు తరాలకు అందించడం అన్నది చాలా ముఖ్యమన్నారు. భవిష్యత్తు తరాలు మంచి ఉద్యోగాలు సాధించాలన్నా, భవిష్యత్ ప్రపంచంలో నెంబర్‌వన్‌గా నిలవాలన్నా భారత్ లాంటి దేశాల్లో నాణ్యమైన విద్య అవసరమన్నారు.

# బావిలోకి దూసుకెళ్లిన వాహనం -ఇద్దరు దుర్మరణం

కడప, ఫిబ్రవరి 1: : వైయస్సార్ జిల్లా పులివెందుల నియోజకవర్గం లింగాల మండలం ఇప్పట్ల గ్రామ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఓ వాహనం బావిలోకి దూసుకెల్లడంతో అందులో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. వీరిని మహారాష్ట్ర వాసులుగా పోలీసులు నిర్ధారించారు. ఈ ప్రమాద సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.

మహారాష్ట్రకు చెందిన సుశీల్ కుమార్ కిల్వాని, ప్రకాష్ బూర టాగూర్ అను ఇరువురు అరటికాయల వ్యాపారులు బుధవారం రాత్రి 10 గంటల ప్రాంతంలో పార్నపల్లె నుంచి పులివెందుల బయలుదేరారు. వీరు ప్రయాణిస్తున్న వాహనం ఇప్పట్ల గ్రామ సమీపంలో ఉన్న లీలావతి వృద్ధాశ్రమం సమీపంలోనిరోడ్డు పక్కన ఉన్న బావిలోకి దూసుకెళ్లింది. ఇక మరో 15 నిమిషాల్లో పులివెందుల చేరాల్సి ఉంది. ఈ విషయము సదరు పులివెందులలో ఉంటున్న వ్యాపారులకు శర్వాణి ద్వారా కిల్వాని, ఠాగూర్ లు తెలియజేశారు. రాత్రి కావస్తున్న ఇరువురు వ్యాపారులు పులివెందుల చేరుకోలేదు. 10 నిమిషాల్లో చేరుకుంటామని శర్వాణి ద్వారా తెలియజేసిన వారు ఒకసారి వారికి ఫోన్ చేయడంతో స్విచ్ ఆఫ్ వచ్చింది. దీంతో అనుమానం వచ్చిన పులివెందుల వ్యాపారులు పరిస్థితిపై గమనించారు.

ఇప్పట్ల సమీపంలో గోడను ఢీ కొట్టిన ప్రదేశాన్ని వారు చూశారు. వాహనం అధువు తప్పి ఉంటుందా అన్న కోణంలో అక్కడే ఉన్న బావిలోకి తొంగి చూడగా తేలాడుతున్న వాహనం కనిపించింది. వెంటనే ఈ సమాచారాన్ని లింగాల స్టేషన్కు తెలియజేశారు. దీంతో లింగాల పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి మునిగి ఉన్న కారును గమనించారు. ఆ తర్వాత యంత్రాల సాయంతో వాహనాన్ని బయటకు తీశారు. అప్పటికే మహారాష్ట్ర వాసులు మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# కేంద్రం నుంచి ఏపికి ఆరు అవార్డులు- అభినందించిన జగన్



అమరావతి, ఫిబ్రవరి 1: ఒక జిల్లా ఒక ఉత్పత్తి లో ఆరు ప్రతిష్టాత్మక అవార్డులను ఆంధ్రప్రదేశ్ కైవసం చేసుకుంది. ఈ నేపథ్యంలో అధికారులను సీఎం జగన్ అభినందించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్–ఓడీఓపీలో ఒక్క ఏపీకే 6 అవార్డులు రావడం గమనార్హం. ఉప్పాడ జామ్దాని చీరలు, అరకు కాఫీకి బంగారు పతకాలు రాగా.. పొందూరు కాటన్, కోడుమూరు గద్వాల్ చీరలకు కాంస్య పతకాలు లభించాయి. మదనపల్లె పట్టు, మంగళగిరి చేనేత చీరలకు ప్రత్యేక జ్యూరీ అవార్డులు లభించాయి.

సామాజిక, ఆర్థిక అభివృద్ధిని ప్రోత్సహించే లక్ష్యంతో దేశంలోని ప్రతి జిల్లా నుంచి ఒక ఉత్పత్తిని ఎంపిక చేసి, బ్రాండింగ్, విస్తృత ప్రచారం కల్పించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం ? వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్. ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో అధికారులు అవార్డులు అందుకున్నారు. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రిని కలిసిన పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ఇతర ఉన్నతాధికారులు కలిశారు. వారిని సీఎం జగన్ అభినందించారు.

# గ్రామ అభివృద్ధిలో కీలకమైనవి విద్య, ఆరోగ్య రంగాలు

## -జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి.



సంగారెడ్డి, ఫిబ్రవరి 1:(నేటి నిజం ప్రతినిధి):గ్రామ అభివృద్ధికి విద్య ఆరోగ్య రంగాలు కీలకమైనవని, ఆ రెండు అభివృద్ధి చెందితే గ్రామమంతా అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి పేర్కొన్నారు.

బుధవారం నారాయణఖేడ్, సిర్గాపూర్ మండలంలో జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి ,నారాయణఖేడ్ శాసనసభ్యులు సంజీవరెడ్డి తో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు,శంకుస్థాపనలు చేశారు.

నారాయణఖేడ్ మండలం పంచగామ, సిర్గాపూర్ మండలం సిర్గాపూర్ గ్రామంలో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాలను, సిర్గాపూర్ కస్తూర్బ గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం నిర్మించిన నూతన భవనాన్ని, సర్వోదయ గ్రామ సేవ ఫౌండేషన్, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని ఆమె ప్రారంభించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యకు మించిన శక్తి ఏదీ లేదని, చదువుతోనే అన్ని విధాల వృద్ధిలోకి వస్తామన్నారు. విద్యార్థులు తమకు నచ్చిన రంగాన్ని ఎంచుకుని పట్టుదలతో చదివి, అనుకున్నది సాధించాలన్నారు. అన్నింటిని అధిగమించేలా ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలని, అనుకున్న గోల్ సాధించేలా నిబద్ధతతో చదవాలన్నారు. బాగా చదువుకుని సమాజంలో ఉన్నతంగా ఎదగాలని ఆమె ఆకాంక్షించారు.

గ్రామ అభివృద్ధిలో కీలకమైనది విద్యా, ఆరోగ్య రంగాలని ఆ రెండు అభివృద్ధి చెందితే గ్రామమంతా అభివృద్ధి చెందుతుందన్నారు.

సిర్గాపూర్ గ్రామాల్లో సర్వోదయ గ్రామ సేవ ఫౌండేషన్, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గ్రంథాలయాన్ని గ్రామ యువత ,విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు.

గ్రామపంచాయతీ భవనాలను ప్రారంభించి ఆయా గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

గ్రామ పంచాయతీల ద్వారా గ్రామ ప్రజలకు మంచి సేవలు అందించాలన్నారు. గ్రామాభివృద్ధికి తమ పూర్తి సహకారం అందిస్తామని, ఏ సమస్యలున్న తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ సంజీవరెడ్డి మాట్లాడుతూ, పార్టీలతో ప్రమేయం లేకుండా పార్టీ రహితంగా అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలన్నారు. గ్రామాల సర్పంచులు ఏవేని సమస్యలుంటే తమ దృష్టికి తీసుకువస్తే, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు.

సిర్గాపూర్ పరిధిలో ఉన్న తాండాలన్నింటికీ బీటీ రోడ్స్ వేయాలని, మనూరు, సిర్గాపూర్ నారాయణఖేడ్ లలో ఆధార్ సెంటర్లు అదనంగా ఏర్పాటు చేయాలని ఆయన కలెక్టర్ ను కోరారు.

అంతకుముందు కలెక్టర్ రానున్న పార్లమెంట్ ఎన్నికల సన్నద్ధతలో భాగంగా నారాయణఖేడ్ సెగ్మెంట్‌కు స్ట్రాంగ్ రూమ్ లు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఏర్పాట్ల కోసం నారాయణఖేడ్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను పరిశీలించారు.

ఈ కార్యక్రమాలలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, ఇన్కమ్ టాక్స్ జాయింట్ కమిషనర్ సుధాకర్ నాయక్, ఆర్డీఓ వెంకటేష్, మండల తాసిల్దార్లు ,ఎంపీడీవోలు, ఇతర ప్రజా ప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు,ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు స్వయంగా రంగంలోకి దిగిన మున్సిపల్, పోలీస్ కమిషనర్లు..





హైదరాబాద్, ఫిబ్రవరి 1: జూబ్లీహిల్స్ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యను అధిగమించడానికి హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డితో కలిసి జీహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ పర్యటించారు. జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్ 45,36 చెక్ పోస్ట్ ప్రాంతాలను పరిశీలించి ట్రాఫిక్ సమస్యను అధిగమించడానికి కావాల్సిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు కమిషనర్. ఇక అవసరమైన చోట ఫ్లై ఓవర్, గ్రేడ్ సేపెరేటర్లు చేపట్టేందుకు ప్రణాళిక ను సిద్ధం చేయాలని అధికారులను కోరారు.

కాగా,గ్రేటర్ హైదరాబాద్ సిటీలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు సమగ్ర ప్రణాళిక తయారు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్రాఫిక్ నిర్వహణ, నియంత్రణపై నిన్న జరిగిన సమీక్షా సమావేశంలో సంబంధిత అధికారులను ఆదేశించారు. అంతర్జాతీయ నగరంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ లో భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ముందు చూపుతో చర్యలు చేపట్టాలన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణను పోలీస్ విభాగం అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని సూచించారు. జీహెచ్ఎంసీ, పోలీసు విభాగాలు సమన్వయంతో ప్రణాళికలు రూపొందించాలని అన్నారు.

ఈ నేపథ్యంలోనే జిహెచ్ ఎంసి కమిషనర్ , హైదరాబాద్ పోలీస్ కమిషనర్ లు నేడు నగరంలోని జూబ్లీ హిల్స్ తో పాటు వివిద ప్రాంతాలలో పర్యటించారు. ట్రాఫిక్ రద్దీని వారు స్వయంగా పరిశీలించారు. అనంతరం రోనాల్డ్ రోస్ మీడియాతో మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి పోలీస్, జిహెచ్ఎంసి, హెచ్ఎండిఎ అధికారుల సమన్వయంతో ప్రణాళిక సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదించనున్నట్లు వెల్లడించారు.

# తరుణ్ జోషికి రామగుండం సీపీగా అదనపు బాధ్యతలు..

కరీంనగర్, ఫిబ్రవరి 1:మల్టీ జోన్ వన్ ఐజి తరుణ్ జోషికి రామగుండం పోలీస్ కమిషనర్ గా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ రాష్ట్ర డీజీపి రవి గుప్త గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. రామగుండం సీపీగా పనిచేస్తున్న రెమా రాజేశ్వరిని అత్యవసరంగా రిలీవ్ అయి తరుణ్ జోషికి బాధ్యతలు అప్పగించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. రేమా రాజేశ్వరిని వుమెన్ సేఫ్టీ డిఐజిగా బాధ్యతలు స్వీకరించాలని ఆదేశించారు.

# నిర్మాణాత్మకమైన విమర్శలు ఆహ్వానించదగ్గవి, సభకు అంతరాయం కలిగించేటటువంటి ప్రవర్తన అంధకారంలో మగ్గిపోతుంది

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:బడ్జెటు సమావేశాలు ఆరంభం కావడాని కంటే ముందు గా ప్రసార మాధ్యాల కు ఒక ప్రకటన ను ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇచ్చారు.

ఈ సందర్భం లో ప్రధాన మంత్రి మాట్లాడుతూ, క్రొత్త పార్లమెంటు యొక్క ఒకటో సమావేశాన్ని గుర్తుకు తీసుకు వస్తూ, ఆ తొలి సమావేశం లో తీసుకొన్నటువంటి ముఖ్య నిర్ణయాన్ని గురించి ప్రముఖం గా ప్రస్తావించారు. “విమెన్ ఎమ్‌పవర్‌మెంట్ ఎండ్ ఎడ్యులేశన్ యాక్టు కు ఆమోదం లభించడం మన దేశ ప్రజల కు ఒక మహత్తరమైనటువంటి క్షణాని కి సూచిక గా నిలచింది” అని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. జనవరి 26 వ తేదీ నాటి గణతంత్ర దినం సంబురాల ను గురించి ఆయన పేర్కొంటూ, దేశం నారీ శక్తి తాలూకు బలాన్ని, పరాక్రమాన్ని మరియు దృఢ సంకల్పాన్ని అక్కున చేర్చుకొంది అన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గారి ప్రసంగం మరియు ఆర్థిక మంత్రి నిర్మల సీతారమణ్ గారు సమర్పించబోయేటటువంటి మధ్యంతర బడ్జెటు ల ప్రాముఖ్యాన్ని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ స్పష్టం చేస్తూ, ఈ ఘటన క్రమాలు మహిళా సాధికారిత ను చాటిచెప్పే వేడుక వంటివి అంటూ అభివర్ణించారు.

గడచిన పదేళ్ళ కాలాన్ని గురించి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ చెబుతూ, పార్లమెంటు లో ప్రతి ఒక్క సభ్యుడి/ ప్రతి ఒక్క సభ్యురాలి తోడ్పాటు ను అంగీకరించారు. ఏమైనా ప్రజాస్వామిక విలువ ల పంథా నుండి వైదొలగి, సభ లో గలభా కు మరియు అంతరాయాని కి పాల్పడిన వారు ఆత్మశోధన చేసుకోవలసిందంటూ ఆయన విజ్ఞప్తి చేశారు. “విమర్శ మరియు ప్రతిపక్షం అనేవి ప్రజాస్వామ్యం లో అతి ముఖ్యమైనవి; అయితే, సమాజం లో పెద్ద వర్గం వారు నిర్మాణాత్మకమైనటువంటి అభిప్రాయాల తో సభ ను సమృద్ధం చేసినటువంటి వారిని జ్ఞాపకం పెట్టుకొంటుండవచ్చు. సభ కు అంతరాయాన్ని కలిగించినటువంటి వ్యక్తుల ను ఏ ఒక్కరు గుర్తు పెట్టుకోర”ని పేర్కొన్నారు.

రాబోయే రోజుల పై ప్రధాన మంత్రి ఆశ పెట్టుకొంటూ, పార్లమెంటు లో చోటుచేసుకొనే చర్చోపచర్చల తాలూకు ప్రభావం దీర్ఘకాలం ఉంటుందని స్పష్టం చేశారు. “ఇక్కడ ఆడే ప్రతి ఒక్క మాట చరిత్ర పుటల లో నమోదు అవుతుంది” అని ఆయన నొక్కి పలికారు. సానుకూలమైన విధంగా తోడ్పాటు ను అందించండి అంటూ సభ్యుల కు ఆయన పిలుపు ను ఇచ్చారు. “నిర్మాణాత్మకమైనటువంటి విమర్శల కు ఇదే ఆహ్వానం. సభ లో వాతావరణాన్ని భంగ పరచేటటువంటి వ్యక్తులు పత్తా లేకుండా పోతారు” అని ప్రధాన మంత్రి అన్నారు. బడ్జెటు సమావేశాలు ఆరంభం అవుతున్న క్రమం లో గౌరవనీయులైన సభ్యులు అందరు ఒక సకారాత్మకమైనటువంటి ప్రభావాన్ని ప్రసరింప చేయడం కోసం ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలి అని ప్రధాన మంత్రి కోరారు. జాతీయ హితాల కు పెద్ద పీట ను వేయవలసింది గా ఆయన ఉద్బోధించారు. “మనం మన అత్యుత్తమైనటువంటి ప్రయాసల కు నడుం కడదాం, మనం ఆలోచనల తో సభ ను సమృద్ధం చేద్దాం. దేశ ప్రజల లో ఉత్సాహాన్ని ఆశావాదాన్ని నింపుదాం, కలసి రండి” అని ఆయన అన్నారు.

త్వరలో సమర్పించనున్న బడ్జెటు విషయమై ప్రధాన మంత్రి మాట్లాడుతూ, “ఎన్నికల కాలం దగ్గర పడుతున్న వేళ లో పూర్తి స్థాయి బడ్జెటు ను సమర్పించడం పరిపాటి కాదు, మేం సైతం అదే సంప్రదాయాన్ని అనుసరిస్తాం; క్రొత్త ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత పూర్తి బడ్జెటు ను మీ ముందుకు తీసుకు రావడం జరుగుతుంది. ఈ సారి ఆర్థిక మంత్రి నిర్మల గారు మన అందరి సమక్షం లో తన బడ్జెటు ను మార్గదర్శక అంశాల తో సహా రేపటి రోజు న సమర్పించనున్నారు” అని ఆయన అన్నారు.

“భారతదేశం సాగిస్తున్నటువంటి సమ్మిళత అభివృద్ధి ప్రస్థానం మరియు సంపూర్ణ అభివృద్ధి యాత్ర ప్రజల యొక్క దీవెనల తో నిరంతరం గా పయనిస్తుంది” అని అంటూ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ తన ప్రసంగాన్ని ముగించారు.

# ఏడేళ్ల చిన్నారి రేప్ కేసులో ముగ్గురికి జీవితఖైదు

## -బలోడా బజార్ జిల్లాలో ఫాస్ట్ ట్రాక్ కోర్టు కీలక తీర్పు

బలోడా ఫిబ్రవరి 1 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: చత్తీస్‌ఘడ్‌లోని బలోడా బజార్ జిల్లాలో ఫాస్ట్ ట్రాక్ కోర్టు కీలక తీర్పు ఇచ్చింది. ఏడేళ్ల చిన్నారిని రేప్ చేసిన కేసులో ముగ్గురు నిందితులకు జీవితఖైదు శిక్షను విధించింది. 2021లో జరిగిన రేప్, మర్డర్ కేసులో ఓ నిందితుడి ఆ ఘటన సమయంలో 17 ఏళ్లు మాత్రమే ఉన్నాడు. అదనపు జిల్లా సెషన్స్ జడ్జి ప్రశాంత్ పరాషర్ ఈ ఆదేశాలను జారీ చేశారు. జనవరి 29వ తేదీన ఆదేశాలు ఇవ్వగా, బుధవారం ఆ తీర్పు కాపీని రిలీజ్ చేశారు. ఐపీసీ, పోక్సో, చట్టాల ప్రకారం నిందితులకు శిక్షను ఖరారు చేశారు. బలోడా బజార్ సిటీ సమీపంలో ఉన్న ఓ గ్రామంలో తన పక్కింట్లో చిన్నారి ఆడుకుంటున్న సమయంలో 17 ఏళ్ల వ్యక్తి ఆ అమ్మాయిని ఎత్తుకెళ్లి రేప్ చేశాడు. ఆ తర్వాత తన తల్లితో కలిసి ఆ చిన్నారిని హత్య చేశాడు. మరో నిందితుడితో కలిసి ఆ పాప మృతదేహాన్ని ఓ బావిలో పడేశాడు. చిన్నారి మృతదేహం దొరికిన తర్వాత పోలీసులు విచారణ చేపట్టి ముగ్గురిపై కేసు బుక్ చేశారు. ఈ కేసులో 29 మంది నుంచి సాక్ష్యాలు సేకరించారు.

# అనుమతులు లేని కాస్మోటిక్ క్లినిక్‌లపై చర్యలు చేపట్టాలి

## -ఔషద నియంత్రణ శాఖ కు వినియోగదారుల మండలి ఫిర్యాదు



హైదరాబాద్ ఫిబ్రవరి 1 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో పుట్ట గొడుగుల్లా వెలుస్తున్న స్లిమ్మింగ్ మరియు కాస్మెటిక్ క్లినిక్ ల అక్రమ వ్యాపార విధానాల వల్ల అమాయకులైన ఆడపిల్లలు, మహిళలు ఆరోగ్య పరంగా అతి దారుణంగా మోసపోతున్నారని, ఆయా సెంటర్ల పై కఠిన చర్యలు చేపట్టాలని ఔషద నియంత్రణ శాఖ కు వినియోగదారుల మండలి డిమాండ్ చేసింది.

ఈ మేరకు గురువారం వినియోగదారుల మండలి రాష్ట్ర అధ్యక్షుడు సాంబరాజు చక్రపాణి హైదరాబాద్ లోని ఔషధ నియంత్రణ శాఖ జాయింట్ డైరెక్టర్ గుగలోతు రాంధన్ కు వినతి పత్రం సమర్పించారు. శంషాబాద్ లోని ఒక డిగ్రీ కళాశాల విద్యార్థిని ఫిర్యాదు మేరకు, బంజారాహిల్స్ ప్రాంతంలో ఉన్న ఒక కాస్మోటిక్ క్లినిక్ నిర్వాహకులు ఇచ్చిన అందమైన ప్రకటనల ప్రకారం, ఇనీనీశ్రీ బిఇబీశ్రీజూబితినిణ బివఇనినీశ్రీనీణఎ ద్వారా లావుగా ఉన్నటువంటి అమ్మాయిల శరీరంలో కొవ్వు శాతం తక్కువగా చేసి, అందంగా తయారు చేస్తామని, ఈ టెక్నాలజీ కి ఈఆం అనుమతులు ఉన్నాయని ప్రకటించడం తో, కొద్దిగా లావుగా ఉన్న బాధితురాలు కాస్మెటిక్ క్లినిక్ ప్రకటనలను నమ్మి, మొదటగా రు 15,000/– తరువాత రు 70,000/– మొత్తం 85,000/– చెల్లించి, కాస్మోటిక్ క్లినిక్ లో చికిత్స ప్రారంభం లోనే, అతి పెద్ద ప్రమాదానికి గురైందని పేర్కొన్నారు.. పొట్ట పై భాగంలో ఉన్న కొవ్వు ను అతి శీతలంలో గడ్డ కట్టించి, తొలగించడానికి బదులు, నాసిరకమైన మెషినరీ వల్ల పొట్ట పైభాగంలో తీవ్రమైన నొప్పి తో, పెద్ద పెద్ద బొబ్బలు రావడం, పొట్ట పైభాగం మొత్తం కూలిపోవడంతో, ప్రాణాపాయ స్థితిలో మరొక కార్పోరేట్ ఆసుపత్రిలో చేరి, చికిత్స పొందుతూ, ప్రాణాలను కాపాడు కొవడం జరిగిందన్నారు.. ఈ క్రమంలో బాధితురాలు వినియోగదారుల మండలి కి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సమాచారం ప్రకారం, హైదరాబాద్ రాజధాని పరిసరాలలో సరియైన అనుమతులు లేని కాస్మోటిక్స్ క్లినిక్ లు అనేకం చర్మవ్యాధి నిపుణులు, కాస్మెటిక్ సర్జన్ లు లేకుండా, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ఆమోదం లేని మిషనరీ లతో, మోసపూరిత ప్రకటనలతో, మహిళలను ఆరోగ్యపరంగా నష్టానికి గురవుతున్నందున, నేడు సాంబరాజు చక్రపాణి ఔషధ నియంత్రణ శాఖ కు ఫిర్యాదు చేయడం జరిగిందని సాంబరాజు చక్రపాణి తెలిపారు.

# తెలుగు రాష్ట్రాలకు రైల్వే కేటాయింపులపై అశ్వినీ వైష్ణవ్ కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్, ఫిబ్రవరి 1: కేంద్ర బడ్జెట్‌లో తెలుగు రాష్ట్రాలకు రైల్వే కేటాయింపులకే రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కీలక వ్యాఖ్యలు చేశారు. గతంతో పోలిస్తే ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు కేటాయింపులు గణనీయంగా పెరిగాయని పేర్కొన్నారు. ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం రైల్వే మంత్రి మీడియాతో మాట్లాడారు.

2009 నుంచి 2014 వరకు ఉమ్మడి ఏపీకి రూ.886 కోట్లు కేటాయించారని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. కానీ ప్రస్తుత బడ్జెట్‌లో ఒక్క ఏపీకే రూ.9,138 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. తెలంగాణకు రూ.5,071 కేటాయించారని పేర్కొన్నారు.

ఏపీలో ఏడాదికి 240 కిలోమీటర్ల ట్రాక్ పనులు జరుగుతున్నాయని.. 98 శాతం విద్యుద్దీకరణ పనులు కూడా పూర్తయ్యాయని చెప్పారు. ఇక తెలంగాణలో రైల్వే పెట్టుబడులు గణనీయంగా పెరిగాయని.. ఇక్కడ 100 శాతం విద్యుద్దీకరణ పూర్తయ్యిందని తెలిపారు. అమృత్ స్టేషన్ల విషయానికొస్తే ఏపీలో 72, తెలంగాణలో 40 అభివృద్ధి చేశామని పేర్కొన్నారు. అయోధ్యకు దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి కొత్త రైళ్లు నడిపిస్తున్నామని చెప్పారు. విశాఖ రైల్వే జోన్ కోసం 53 ఎకరాలు అవసరమని.. తమకు ఇంకా ఆ భూమి అందలేదని తెలిపారు.

# ఎమ్మెల్సీ కవితను విమర్శిస్తే సహించేది లేదు : బీసీ సంఘాల నాయకులు



హైదరాబాద్, ఫిబ్రవరి 1:అసెంబ్లీ ప్రాంగణంలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలంటూ ఉద్యమిస్తున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ చేసిన విమర్శలను బీసీ సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. విగ్రహం ఏర్పాటు చేస్తారా లేదా అని చెప్పకుండా విమర్శలు చేయడం తగదన్నారు. ఇలానే విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. యునైటెడ్ ఫ్రాంట్ నాయకులు, బీసీ సంఘాల నాయకులు గురువారం సోమజి గూడ ప్రెస్ క్లబ్‌లో మీడియా సమావేశం లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యునైటెడ్ పూలే ఫ్రెంట్ రాష్ట్ర నాయకుడు రాజారామ్ యాదవ్ మాట్లాడు తూ..మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ నోరు అదుపులో పెట్టుకోవా లని సూచించారు. అసెంబ్లీలో పూలే విగ్రహం ఏర్పాటు కోసంతో పాటు బీసీల హక్కుల సాధనకు ఎమ్మెల్సీ కవిత ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని ప్రకటించారు.

**ఇందిరా పార్కు వద్ద మహాధర్నా**

ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్సీ కవిత ఉద్యమిస్తే అప్పటి ప్రభుత్వం సానుకూలంగా స్పందించిన విషయాన్ని ప్రస్తావించారు. పూలే విగ్రహం ఏర్పాటు చేయాలన్న డిమాండ్ తో ఈ నెల రెండో వారంలో ఇందిరా పార్కు వద్ద మహాధర్నా నిర్వహించబోతున్నామని పేర్కొన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, బీసీ విద్యార్థి సంఘాల జేఏసీ చైర్మన్ డా. ఎల్చల దత్తాత్రేయ,బొల్ల శివ శంకర్ పద్మశాలి సంఘం జాతీయ నాయకులు, గౌతమ్ ప్రసాద్, కోలా శ్రీనివాస్ సంచార జాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుఇతి, ఆలకుంట్ల హరి, యూపీఎఫ్ నగర అధ్యక్షుడు, దోగుంట్ల నరేష్, ఎంబీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ఓయూ జేఏసీ నాయకులు మన అశోక్ యాదవ్, చింత మహేష్ కుమార్, అర్జున్ అనిల్ ప్రజాపతి పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డి పాలనలో ప్రజలకు కష్టాలు తప్పవు : లక్ష్మీపార్వతి

సూర్యాపేట, ఫిబ్రవరి 1: రాజకీయ పరిణతి, అనుభవంలేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో ప్రజలకు కష్టాలు తప్పవని ఆంధ్రప్రదేశ్ తెలుగు అకాడమీ చైర్‌పర్సన్ డాక్టర్ లక్ష్మీపార్వతి అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా నడిగూడెంలో రాజావారి కోటలో కన్నెగంటి వేణు ప్రసాద్ చిత్ర పటానికి పూలమాల వేసిన అనంతరం కొద్దిసేపు విలేకరుల తో మాట్లాడారు.

కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో ముఖ్యమంత్రులు స్వతంత్రంగా వ్యవహరించే పరిస్థితి ఉండదని, ప్రతి చిన్న అంశానికి ఢిల్లీ పెద్దల సూచనలు సలహాలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. దీంతోపాటు ప్రజల సమస్యలు పరిష్కారం చేయడం ఎన్నికల్లో విమర్శించినంత సులభం కాదన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశారని కొనియాడారు.

ముఖ్యంగా రైతాంగాన్ని ఆర్థికంగా ఆదుకున్న విషయాన్ని ఆమె గుర్తు చేశారు. భూగర్భ జల వనరులు పెరిగేందుకు మిషన్ కాకతీయ పేరుతో చెరువుల పూడిక తీయించారని పేర్కొన్నారు. మిషన్ భగీరథతో ప్రతి ఇంటికి నల్లాల ద్వారా స్వచ్ఛమైన నీటిని అందించిన చరిత్ర కేసీఆర్‌ది అన్నారు.

# శాసనసభ్యుడిగా ప్రమాణం చేసిన కేసీఆర్.. హాజరైన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు..



హైదరాబాద్, ఫిబ్రవరి 1:శాసనసభ సభ్యుడిగా బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రమాణస్వీకారం చేశారు. స్పీకర్ ఛాంబర్‌లో సభాపతి గడ్డం ప్రసాద్ కేసీఆర్‌తో ప్రమాణం స్వీకారం చేశారు. కేసీఆర్ ప్రమాణస్వీకారం కార్యక్రమం సందర్భంగా అసెంబ్లీకి భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలు తరలివచ్చారు. నవంబర్‌లో నెలాఖరులో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ గజ్వేల్ శాసనసభ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన విషయం తెలిసిందే. డిసెంబర్‌లో కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలందతో ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఓవైసీ ప్రమాణం చేయించిన విషయం తెలిసిందే.

అయితే, ఆ సమయంలో ఎర్రవెల్లిలోని వ్యవసాయక్షేత్రంలో పడిపోగా.. తుంటికి గాయమైంది. ఆ తర్వాత ఆయన హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలోకి చికిత్స తీసుకొని కోలుకున్నారు. ఈ క్రమంలో ఆయన ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణం అనంతరం అసెంబ్లీలోని ప్రతిపక్ష నేత కార్యాలయంలో పూజలు చేశారు. బీఆర్ఎస్ శాసనసభ పక్ష నేతగా కేసీఆర్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎన్నుకున్న విషయం తెలిసిందే. కార్యక్రమంలో శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావుతో పాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# ఏపీలో ఎన్నికల శంఖారావం పూరించిన పురందరేశ్వరి..



అమరావతి, ఫిబ్రవరి 1: ఆంధ్రప్రదేశ్ లో భారతీయ జనతా పార్టీ ఎన్నికల శంఖరావాన్ని పూరించింది. ఏకకాలంలో రాష్ట్రంలోని 25 పార్లమెంటరీ నియోజకవర్గాల్లో ఎన్నికల కార్యాలయాలు ప్రారంభించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందరేశ్వరి నర్సాపురం పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలోని భీమవరంలో వర్చువల్ పద్ధతిలో రాష్ట్రంలోని అన్ని కార్యాలయాలను గురువారం ప్రారంభించారు. ఆయా జిల్లాల్లో పార్టీ శ్రేణులు ఎల్ ఇడి స్క్రీన్ లద్వారా పురంధరేశ్వరి సందేశాన్ని వీక్షించారు. తొలుత బీజేపీ శ్రేణులు భీమవరం పట్నంలో 5కి.మీ మేర భారీ ర్యాలీ నిర్వహించారు.

పురంధరేశ్వరికి పార్టీ శ్రేణులు గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో పురందరేశ్వరి మాట్లాడుతూ.. శంఖం పూరించడం ద్వారా ఎన్నికల నగారా మోగించామని తెలిపారు. ఒకేసారి 25 పార్లమెంట్ ఎన్నికల కార్యాలయాలు ప్రారంభించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. వారసత్వ నాయకత్వానికి బీజేపీలో తావు లేదని, తండ్రి తర్వాత కొడుకు అనేలా బీజేపీ లో ఉండదన్నారు. కష్టపడ్డ కార్యకర్తకు మాత్రమే ఈ పార్టీలో గుర్తింపు ఉందని స్పష్టం చేశారు.

మధ్యప్రదేశ్, చత్తీస్ గడ్ లలో అనూహ్యంగా బీజేపీ అధికారంలోకి వచ్చిందని తెలిపారు. 2014 ముందు స్కాముల పర్వం దేశంలో కొనసాగిందని, 2014 తర్వాత దేశంలో స్కీములు మాత్రమే ప్రజలు చూస్తున్నారన్నారు. నరసాపురం లోక్ సభ స్థానంలో రెండు పర్యాయాలు బీజేపీ కైవసం చేసుకున్న చరిత్ర ఉందన్నారు. 2024 ఎన్నికల్లో దేశంలో బీజేపీ 350 ఎంపీ సీట్లు గెలవనున్నట్లు విశ్లేషకులు చెబుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై ఆమె మాట్లాడుతూ? తలలేని మొండెంలా రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ మిగిలిందని ఆమె ఆరోపించారు. రాష్ట్రంలో పేదలకు ఎన్ని ఇల్లు కట్టి ఇచ్చారో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

స్టిక్కర్ల ప్రభుత్వంగా ఈ ప్రభుత్వం మిగిలిపోతుందని ఆమె ఎద్దేవా చేశారు. బిల్లులు రాక ప్రైవేట్ ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీని దూరం పెడుతున్నాయని ఆమె ఆరోపించారు. పొత్తుల విషయంపై మాట్లాడుతూ? ప్రస్తుతం జనసేనతో మాత్రమే పొత్తులో ఉన్నామని, పొత్తుల విషయాన్ని కేంద్రం నిర్ణయిస్తుందని ఆమె స్పష్టంచేశారు. వైసిపి ప్రభుత్వం విధ్వంసక పాలన విద్వేషపూరిత పాలన కొనసాగిస్తోందని ఆమె ధ్వజమెత్తారు. ప్రజావేదిక కూల్చడంతో ప్రారంభమై ఆలయాలు సైతం ధ్వంసం చేస్తున్నారన్నారు. ఏపీలో ప్రశ్నిస్తే అట్రాసిటీ కేసులు పెట్టి జైల్లో పెడుతున్నారని, సాధికార యాత్ర చేసే నైతిక హక్కు వైసీపీకి లేదని ఆమె ఆరోపించారు. ప్రజా కంటక పాలనపై గళ మెత్తాల్సిన బాధ్యత ప్రతి బీజేపీ కార్యకర్త తీసుకోవాలన్నారు.

రాజధానులు లేని రాష్ట్రం ఏది అంటే ఆంధ్రప్రదేశ్ అని చెప్పుకునే పరిస్థితి రాష్ట్రంలో నెలకొందన్నారు. తెలుగుదేశం, వైసిపి పార్టీలు కేంద్రం సహకరించలేదని చెబుతున్నాయని, డిపిఆర్ కు ముందే 2500 కోట్లు రాజధానికి కేంద్రం ఇచ్చిందని స్పష్టం చేశారు. నరసాపురం వశిష్ట వారధికి కేంద్రం 400 కోట్ల రూపాయలు నిధులు కేటాయించిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. జాతీయ హోదా ఇచ్చిన తర్వాత పోలవరం ప్రాజెక్టుకు ప్రతి పైసా కేంద్రమే చెల్లిస్తుందని స్పష్టం చేశారు. పోలవరం నిర్మాణంలో టిడిపి హయాంలో మూడేళ్ల జాప్యం జరిగిందని, వైసీపీలో రివర్స్ ట్రెండింగ్ వల్ల పోలవరం దెబ్బతిందన్నారు. కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల ప్రత్యేక హోదా కోసం పోరాడాలని అంటున్నారని, ప్రత్యేక హోదా ఇవ్వలేమని కేంద్రం స్పష్టం చేశాక ప్యాకేజీకి ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం ఒకే చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. టిడిపి, వైసిపి, కాంగ్రెస్ మూడు పార్టీలు బిజెపిపై నిందలు వేస్తున్నాయని ఆమె ఆరోపించారు.

**పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం..**

జిల్లా పార్టీ సమావేశంలో బీజేపీ అధ్యక్షురాలు పురందరేశ్వరి పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. అలాగే ఫిబ్రవరి 20నుండి 29 వరకు ప్రజా పోరుయాత్ర నిర్వహిస్తామన్నారు ప్రతి కార్యకర్త చేతిలో బీజేపీ జెండా గుండెలో ఏపీ అభివృద్ధి అజెండా ఉండాలని ఆమె పిలుపునిచ్చారు. కేంద్రం చేసే ప్రతి కార్యక్రమం ప్రజల్లోకి తీసుకెళ్లాలని వివరించారు. ఏపీలో బీజేపీ బలోపేతానికి పార్టీశ్రేణులు కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. బీజేపీ రాష్ట్ర కార్యదర్శి భూపతిరాజు శ్రీనివాసరాజు వర్మ మాట్లాడుతూ .. రాబోయే ఎన్నికల్లో నరసాపురం ఎంపీగా బీజేపీ అభ్యర్థి గెలుపొందడం ఖాయమన్నారు.

రాష్ట్రంలో అక్రమ వ్యాపారంపై ప్రశ్నిస్తే అధికార పార్టీ నేతలు పురందేశ్వరిపై తప్పుడు వ్యాఖ్యలు చేశారని, ఒక మహిళపై మాట్లాడిన భాష సక్రమంగా లేదన్నారు. తమకు చేతకాక కాదని.. తన్ని తోలు తీస్తామని ఆయన హెచ్చరించారు. ప్రజల్ని మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం కావాలా.. మోడీ ప్రభుత్వం కావాలా అనేది ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. మీ చెల్లిని కూడా చూడలేని ముఖ్యమంత్రికి మహిళా సాధికారత కోసం మాట్లాడే హక్కు లేదని ఆయన ఎద్దేవా చేశారు. నరసాపురం పార్లమెంట్ లో బీజేపీ మూడుసార్లు పోటీ చేస్తే రెండుసార్లు ఎంపీగా గెలుచుకున్న చరిత్ర ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షులు నార్ని తాతాజీ, పార్టీ రాష్ట్ర నాయకులు పాకా సత్యనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగి కాశీ విశ్వనాథ్ రాజు, రాష్ట్ర కార్యదర్శి భూపతిరాజు శ్రీనివాస వర్మ, మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు షేక్ బాజీ, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు నిర్మల కిషోర్, దంతులూరు నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్ర ప్రదేశ్‌లో పెరిగిపోతున్న అధికార పార్టీకి నేతల అవినీతి అక్రమాలు

**-ప్రశ్నించిన వారిపై దాడులు..ఐహెచ్‌అర్‌పి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సివిల్ రైట్స్ ఆందోళన**

అమరావతి ఫిబ్రవరి 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్); ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రము లో అధికార పార్టీకి చెందిన వైకాపా నేతలు వారి అవినీతి అక్రమాలను ప్రశ్నించిన వారిపై దాడులకు పాల్పడటం..అత్యంత దారుణమని అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సివిల్ రైట్స్ చైర్మన్ కరణం తిరుపతి నాయుడు ఆందోళన వ్యక్తం చేసారు.ఏలూరు జిల్లా వెండులూరు నియోజకవర్గం – పెదవేగి మండలం లక్ష్మీపురం లోని పోలవరం కుడి కాల్వ గట్టుపై అధికార వైకాపా అక్రమంగా గ్రావెల్ తవ్వుతుండగా అడ్డుకున్నందుకు తెదేపా వారిని వైకాపా నాయకులు అనుపరాధ్లతో వివక్షదారహితంగా కొట్టడం దారుణమన్నారు. ఈ సంఘటనపై పోలీసులు ప్రేక్షక పాత్ర వించడం విద్దురమన్నారు. ఇటీవల రాష్ట్రము లో అధికార పార్టీకి చెందిన వారి అవినీతి ఆగడాలు మితిమీరి పోయాయని ఆయన ఆరోపించారు.వాటిని ప్రశ్నించిన వారిపై ఎదురుదాడులకు దిగటం వారికి పరిపాటిగా మారిందని పేర్కొన్నారు. దౌర్జన్యం చేస్తున్నవారికి రాష్ట్ర హోమ్ మంత్రి, నియోజకవర్గ ఎమ్మెల్యే అండదండలున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయని తిరుపతి నాయుడు పేర్కొన్నారు. వెంటనే వేరిపై క్రిమినల్ క్రిమికల్ క్రిమినల్ కేసు పెట్టి నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేసారు. కడప జిల్లాలో ప్రతి పక్ష నాయకులపై దారులు చేస్తుంటే పోలీస్ చూస్తూ ఊరుకోవడం ప్రాథమిక హక్కులకు అరిస్తుందని ఇస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నికల మూడు నెలలు ఉందనగా అధికార పార్టీ నాయకులు దాడ చేస్తుంటే ఇది అత్యంత ప్రమాదకరమైన అంశమని పేర్కొన్నారు. అలాగే పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం కృష్ణ నది ఒడ్డున మత్య కార్మికుడు ఎప్పై వేధింపుల వలన ఆత్మహత్య చేసుకోవడం అత్యంత దారుణమని పేర్కొన్నారు.కావున తక్షణమే రాష్ట్ర హోం మంత్రి డిజిపిని తొలిగించాలని తిరుపతి నాయుడు డిమాండ్ చేశారు.ఇట్టి విషయమై ఐహెచ్‌అర్‌పి,కేంద్ర హోం మంత్రి, కేంద్ర ఎన్నికల కమిషర్ కు పిర్యాదు చేయనున్నట్లు తిరుపతి నాయుడు పేర్కొన్నారు.

# సర్పంచ్ సేవలు మరువలేనివి, అభినందనీయం

## – గ్రామసర్పంచ్ ను సన్మానించిన పలువురు



ఖమ్మం, ఫిబ్రవరి 1:(నేటినిజం ప్రతినిధి): కొనిజర్ల మండలం పెద్దమునగాల గ్రామ పంచాయితీలో సర్పంచ్, వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమం పంచాయితీ కార్యదర్శి బోడ రాము ఆధ్వర్యంలో జరిగింది. నేటితో గ్రామ పంచాయతీ పాలకవర్గం పదవీకాలం ముగియడంతో గ్రామ ప్రజలు, ఉద్యోగులు, ఆశ వర్కర్లు, అంగన్వాడీలు సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పరికపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ... ఈ గ్రామానికి సేవ చేసుకునే అదృష్టాన్ని, భాగ్యాన్ని పెద్దమునగాల గ్రామ ప్రజలు నాకు కలిగించారని ఈ ఐదు సంవత్సరాలు గ్రామ అభివృద్ధి పనులలో భాగంగా దాదాపు కొటిన్నర రూపాయల సిసి రోడ్లు, డ్రైనేజీలు, సీతారామ కళ్యాణ మండపం, వైకుంఠ ధామం, పల్లె దవాఖాన, వాటర్ ట్యాంక్, మినరల్ వాటర్ ప్లాంట్, ఫ్లవర్ గార్డెన్, పంచాయతీ ఆఫీస్ భవనం, నర్సరీ, కంపోస్ట్ షెడ్ వేసి అన్ని రకాలుగా గ్రామాన్ని అభివృద్ధి బాటలో తీర్చిదిద్ది ముందు స్థానంలో నిలిపారన్నారు. గ్రామ సర్పంచ్ కి సహకరించిన పాలకవర్గానికి, గ్రామ ప్రజలకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలతో పాదాభివందనాలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... ఈ ఐదు సంవత్సరాలు పెద్దమునగాల గ్రామ సర్పంచ్ గా పరికపల్లి శ్రీనివాస్ ను గెలిపించుకోవడం ఈ గ్రామ ప్రజల అదృష్టమని చిరస్థాయిగా నిలిచిపోయినటు వంటి పనులను ఈ గ్రామానికి చేశారని గ్రామంలో ఎవరికి కష్టం వచ్చిన నేనున్నానని గ్రామ ప్రజలకు ఒక భరోసానిచ్చి వారికి ఆర్థిక సహాయం అందించే వారని ఇంకా ఉన్నత పదవులు పొంది ప్రజలకు సేవ చేయాలని కొనియాడారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి బోడ రాము, ప్రధానోపాధ్యాయు లు కృష్ణయ్య, పారిశుద్ధ్య కార్మికులు, ఆశా వర్కర్లు, అంగన్వాడిలు, గ్రామ దీపికలు, గ్రామ ప్రజలు తదితరులున్నారు.

# పెన్షనర్లకు అన్ని విధాలుగా అండగా ఉంటా : ఎమ్మెల్యే సంజయ్ కుమార్



జగిత్యాల ఫిబ్రవరి 1:పెన్షనర్లకు అన్ని విధాలుగా అండగా ఉంటానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు ఎమ్మెల్యేను కలిసి తమ సమస్యలను వివరించారు. అనంతరం అసోసియేషన్ ముద్రించిన 2024 డైరీలను, క్యాలెండర్లను ఎమ్మెల్యే ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక తొలి దశ, మలి దశ ఉద్యమాల్లో కేసీఆర్ వెంట నడిచిన పెన్షనర్లకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పీఆర్సీలో 43 శాతం పెంచిన విషయాన్ని గుర్తుచేశారు.పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న అసోసియేషన్ ప్రతినిధులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి బొల్లం విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, సహాయ ఆధ్యక్షుడు పి.సి.హన్మంత రెడ్డి, ఉపాధ్యక్షుడు యాకూబ్ పాల్గొన్నారు.

# పిడిఎస్ లో భాగంగా ఎఎవై కుటుంబాల కోసం చక్కెరసబ్సిడీ పథకానికి ఆమోదాన్ని తెలిపిన మంత్రిమండలి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:సార్వజనిక వితరణ పథకం (పిడిఎస్) మాధ్యం ద్వారా అంత్యోదయ అన్న యోజన (ఎఎవై) కుటుంబాల కోసం చక్కెర సబ్సిడీ తాలూకు పథకాన్ని మరో రెండు సంవత్సరాల పాటు, అంటే 2026 వ సంవత్సరం మార్చి నెల 31 వ తేదీ వరకు పొడిగించడానికి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షత న జరిగిన కేంద్ర మంత్రి వర్గ సమావేశం ఆమోదాన్ని తెలియ జేసింది.




దేశం లోని పౌరుల శ్రేయం కోసం మరియు దేశం లో నిరుపేదల కు చక్కెర ను అందుబాటు లో ఉంచడం కోసం కేంద్ర ప్రభుత్వం దృఢం గా కట్టుబడి ఉంది అనడానికి ఒక సూచికయా అన్నట్లుగా ఉన్నటువంటి ఈ పథకం ఆయా నిరుపేదల చెంతకు చక్కెర చేరడానికి పూచీ పడుతున్నది. మరి వారి హారం లో శక్తి ని జత చేస్తున్నది. తద్వారా వారి ఆరోగ్యం మెరుగు పడాలన్నదే దీనిలోని ఉద్దేశ్యం. ఈ పథకం లో భాగం గా, కేంద్ర ప్రభుత్వం ఈ పథకం లో పాలుపంచు కొంటున్నటు వంటి రాష్ట్రాల లో ఎఎవై కుటుంబా ల కు చక్కెర పై ప్రతి నెల ప్రతి కిలో కు 18 రూపాయల 50 పైసల సబ్సిడీ ని అందిస్తోంది. ఈ ఆమోదం తో 15వ ఆర్థిక సంఘం (2020-21 నుండి 2025-26) కాలావధి లో 1,850 కోట్ల రూపాయల కు పైగా లాభం ఒనగూరవచ్చన్న అంచనా ఉంది. ఈ పథకం తో దేశం లో సుమారు గా 1.89 కోట్ల ఎఎవై కుటుంబాల కు లాభం కలుగుతుందని ఆశించడమైంది.

భారతదేశం ప్రభుత్వం ఇప్పటికే ప్రధాన్ మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన (పిఎమ్-జికెఎవై) లో భాగం గా ఆహార పదార్థాల ను ఉచితం గా సమకూర్చుతున్నది. పిఎమ్-జికెఎవై పరిధి కి వెలుపల కూడా పౌరుల కు చాలినంత ఆహారం అందేటట్లు గా పూచీ పడాలన్న ఉపాయం లో భాగం గా తక్కువ ధరల లో మరియు సమంజసమైనటువంటి ధరల లో 'భారత్ ఆటా', 'భారత్ దాల్', టొమేటోలు మరియు ఉల్లిపాయల ను అమ్మడం జరుగుతున్నది. ఇంతవరకు సుమారు 3 లక్షల టన్నుల భారత్ దాల్ (సెనగ పప్పు) ను మరియు దాదాపు గా 2.4 లక్షల టన్నుల భారత్ ఆటా ను విక్రయించడం జరిగింది. ఫలితం గా, సామాన్య వినియోగదారుల కు మేలు కలిగింది. ఈ ప్రకారం, సబ్సిడీ పప్పు, పిండి, ఇంకా చక్కెర అందుబాటులోకి రావడం తో భారతదేశం లో సామాన్య పౌరుల కు ఆహారాన్ని సమకూర్చడమైంది. తత్ఫలితం గా 'అందరికీ ఆహారం, అందరికీ పోషణ' కు సంబంధించిన మోదీ యొక్క హామీ నెరవేరింది.

ఈ ఆమోదం తో, ప్రభుత్వం పిడిఎస్ ద్వారా ఎఎవై కుటుంబాల కు ప్రతి నెల ప్రతి కుటుంబానికి ఒక కిలో వంతున చక్కెర ను పంపిణీ చేయడం కోసం ఈ పథకం లో భాగస్వాములు గా ఉన్న రాష్ట్రాల కు సబ్సిడీ ని ఇవ్వడాన్ని కొనసాగిస్తుంది. చక్కెర ను కొనుగోలు చేసే మరియు పంపిణీ చేసే బాధ్యత రాష్ట్రాల ది.

# రామకృష్ణ మఠం ఆర్యజననిపై ప్రశంసల వర్షం కురిపించిన హరీశ్ రావు

సిద్దిపేట, ఫిబ్రవరి 1: సిద్దిపేట పట్టణంలోని స్థానిక విపంచి ఆడిటోరియంలో హైదరాబాద్ కు చెందిన రామకృష్ణ మఠం ఆర్యజనని ఆధ్వర్యంలో గర్భిణులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు మాట్లాడుతూ.. గర్భిణిలకు అవసరమైన సలహాలు, సూచనలను అందిస్తూ నార్మల్ డెలివరీ లక్ష్యంగా అవగాహన కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. సంస్కృతీ, సంప్రదాయాలను, పురాణేతిహాసాలను చక్కగా వివరిస్తూ ఒక కొత్తతరం ఈ భూమి మీదకు రావడానికి కృషి చేస్తున్న రామకృష్ణ మఠం నిర్వహిస్తున్న ఆర్యజననికి తల్లులంతా ఋణపడి ఉంటారన్నారు. రాష్ట్రంలో 90 శాతం ప్రసవ సమయంలో వివిధ కారణాలతో సిజేరియన్లు జరుగుతున్నాయని, ఈ నేపథ్యంలో ఆర్యజనని ప్రయత్నం ప్రశంసనీయమన్నారు.



ఈ కార్యక్రమంలో రామకృష్ణ పరమహంస భక్తులు దశరథ్, ఆర్యజనని బృందానికి చెందిన డాక్టర్ అనుపమ, శ్రీమతి వృషాలి, శ్రీమతి మాధవి పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం గర్భిణిలకు పోషకాలతో కూడిన ఆహారాన్ని పంపిణీ చేశారు.

# పొగాకు నియంత్రణ కోసం ఉద్యమ స్ఫూర్తి మాచన రఘునందన్

-సైఫర్ గ్లోబల్ ప్రశంస



హైదరాబాద్, ఫిబ్రవరి 1:పొగాకు నియంత్రణ కోసం ఉద్యమ స్ఫూర్తి అవసరమని,అది కలిగి ఉన్న వ్యక్తి మాచన రఘునందన్ అని అంతర్జాతీయ పొగాకు నియంత్రణ వేదిక సైఫర్ గ్లోబల్ ఉద్ఘాటించింది. గురువారం నాడు జరిగిన గ్లోబల్ టుబాకో కంట్రోల్ వెబినార్ లో భారత దేశం నుంచి ఇద్దరు వ్యక్తులు పాల్గొనగా ..దక్షిణ భారతం నుంచి పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటీ తాసిల్దార్ గా పని చేస్తున్న మాచన రఘునందన్ కు దక్కింది. ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ..అంతర్జాతీయంగా ఫిబ్రవరి నెల ను "చెక్ యువర్ హెల్త్" మాసం గా పరిగణిస్తారని చెప్పారు. ఈ కోవ లోనే ప్రపంచ వ్యాప్తంగా పొగాకు నియంత్రణ ఆవశ్యకత పై పలు దేశాల వక్తలు ఈ వెబినార్ లో పాల్గొన్నారని చెప్పారు.రెండు దశాబ్దాలుగా పొగాకు నియంత్రణ కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్న దరిమిలా తనకు ప్రత్యేక ఆహ్వానం అందిందని చెప్పారు. ఇప్పటికే తనకు పలు అంతర్జాతీయ అవార్డుల తో పాటు అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్) వారి ప్రశంసలు,ఇంగ్లాండ్ జర్మనీ,ఆఫ్రికా,అమెరికా తదితర దేశాల నుంచి సైతం పొగాకు నియంత్రణ సదస్సు ల్లో పాల్గొనే అవకాశం దక్కిందన్నారు. ధూమపానం చేసే వారిని ఆలోచింపజేసేలా చేయడం తో పాటు ,ఆ దురాలవాటు మానేలా కృషి చేస్తున్నందుకు సైఫర్ గ్లోబల్ తనను అభినందించడం గర్వ కారణం గా ఉందని రఘునందన్ అన్నారు. ఈ నెల 21 న "నో స్మోకింగ్ డే" సంధర్భంగా జాతీయ స్థాయిలో పలు కార్యక్రమాలు దేశ వ్యాప్తంగా నిర్వహిస్తారనిరఘునందన్ వెల్లడించారు.

# నూతన సాంకేతిక రంగంలో ప్రైవేటు పెట్టుబడులు ప్రోత్సహించడానికి లక్ష కోట్ల కార్పస్ ఏర్పాటును ప్రతిపాదించిన ఆర్థిక మంత్రి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:నూతన సాంకేతిక రంగంలో ప్రైవేటు పెట్టుబడులు ప్రోత్సహించడానికి లక్ష కోట్ల కార్పస్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తోంది. నూతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగానికి ప్రాధాన్యత ఇస్తున్న యువతను ప్రోత్సహించడానికి ప్రభుత్వ నిర్ణయం ఉపయోగపడుతుందని కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఈరోజు పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన 2024-25 ఆర్థిక సంవత్సరం తాత్కాలిక బడ్జెట్ లో శ్రీమతి నిర్మలా సీతారామన్ నూతన పథకాన్ని ప్రతిపాదించారు.

వడ్డీ లేని రుణంతో 50 సంవత్సరాల కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తారు. ఇది దీర్ఘకాలిక ఫైనాన్సింగ్ లేదా రీ ఫైనాన్సింగ్ కోసం దీర్ఘకాలిక కాలపరిమితి, తక్కువ లేదా సున్నా వడ్డీ రేట్లతో రుణాలు అందిస్తుంది.

' ప్రైవేటు రంగంలో నూతన సాంకేతిక రంగాలలో పరిశోధనలు, ఆవిష్కరణలు సాధించడానికి ఇది ప్రైవేటు పెట్టుబడులు ప్రోత్సహిస్తుంది. దేశాభివృద్ధికి యువత, సాంకేతిక పరిజ్ఞానాన్ని మేళవించే కార్యక్రమాలు అవసరం' అని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు.

రక్షణ అవసరాల కోసం డీప్ టెక్ టెక్నాలజీని బలోపేతం చేయడానికి, వేగంగా 'ఆత్మ నిర్భర్ భారత్ ' సాధించడానికి పథకం ఉపయోగపడుతుందని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.

## సాంకేతిక మార్పులు

ప్రజలు, వ్యాపార రంగంలో నూతన తరం సాంకేతిక పరిజ్ఞానం , డేటా సమూల మార్పులు తీసుకు వస్తున్నాయని శ్రీమతి నిర్మలా సీతారామన్ వ్యాఖ్యానించారు. నూతన ఆర్థిక అవకాశాలను తీసుకు వస్తున్నా మార్పులు సమాజంలో అట్టడుగున ఉన్న వాటితో సహా అందరికీ సరసమైన ధరలలో అధిక-నాణ్యత సేవలను అందించడానికి వీలు కల్పిస్తున్నాయి అని ఆర్థిక మంత్రి అన్నారు.

ప్రపంచ స్థాయిలో భారత్ కు అవకాశాలు లభిస్తున్నాయని పేర్కొన్న నిర్మలా సీతారామన్, "భారతదేశం ఆవిష్కరణలు, వ్యవస్థాపక శక్తి ద్వారా ప్రపంచానికి పరిష్కారాలను చూపుతోంది" అని మంత్రి పేర్కొన్నారు.

# రాజన్న అలయాభివృద్ధికి 20 కోట్ల నిధులివ్వడం అభినందనీయం

- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి

-సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం, ప్రభుత్వ విప్ 'ఆది' లకు ధన్యవాదాలు



రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 1:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ రాజన్న ఆలయఅభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం 20 కోట్ల నిధులు మంజూరు కేటాయించడం అభినందనీయమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ చేయని విధంగా వేములవాడ నియోజకవర్గం కాంగ్రెస్ హయాంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, అన్నారు. గత ప్రభుత్వంలో వీటీడీఏ సమావేశం ఒక్కసారైనా పెట్టలేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో వీటీడీఏ మీటింగ్ పెట్టడం, అందులో టెంపుల్ డెవలప్మెంట్ సమావేశం నిర్వహించడం చాలా సంతోషం అన్నారు. ఆర్టీసీ ఉద్యోగాలు కల్పిస్తున్నటువంటి ఘనత కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి సీఎంకి దక్కిందని, గత ప్రభుత్వంలో ఎలాంటి ఉద్యోగాలు కల్పించని దుర్మార్గమైన పార్టీ ఏదైనా ఉన్నదంటే అది టీఆర్ఎస్ పార్టీ ఆయన అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కొడుకు కేటీఆర్ కి మతిభ్రమించి మాట్లాడుతున్నాడని, నోరు అదుపులో పెట్టుకొని ఉండాలని హితవు పలికాడు. వేములవాడ రోడ్ల విస్తరణ, బ్రిడ్జి నిర్మాణానికి మరో 35 కోట్ల నిధులు విడుదల చేస్తానని చెప్పడం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి కూరగాయల కొమురయ్య, బీసీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ నాగుల రాము గౌడ్, పట్టణ ఉపాధ్యక్షులు నేరెళ్ల శ్రీధర్ గౌడ్, నాయకులు కూర దేవయ్య, దాడి మల్లేశం, గంటల ప్రకాష్, షేక్ ఫిరోజ్, సిరిగిరి శ్రీకాంత్, గుర్రం తిరుపతి, సారం పెల్లి భాను, తూటు సాయి, గీగురు సాయి తదితరులు ఉన్నారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు

-కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి



కరీంనగర్, జనవరి 31: కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ చర్యల దృష్ట్యా నియమ నిబంధనలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సంబంధిత ఏసీపీ ల నుంచి అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులను నిర్వహించకూడదని చెప్పారు. అనుమతులు లేకుండా ఎటువంటి సభలు సమావేశాలు, ర్యాలీలు నిర్వహించకూడదని సంబంధిత అధికారుల నుండి అనుమతులు తప్పనిసరి అని తెలిపారు అనుమతుల కోసం దరఖాస్తు చేయడం ద్వారా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అట్టి కార్యక్రమానికి తగిన విధంగా పోలీసు శాఖ భద్రతాపరమైన చర్యలు చేపడుతుంది అన్నారు. ఈ చట్టం అమలులో వుండగా ఇతరులను గాయపరిచే విధంగా ఉండే వస్తువులు, మారణా యుధాలను ధరించి సంచరించకూడదని, రోడ్లు, ప్రజలకు ఉపయోగపడే ఇతర స్థలాల్లో జనాన్ని సమీకరించకూడదన్నారు. జన సంచారం, అనుమతి పత్రాలలో పేర్కొన్నబడిన ప్రాంతాలలో మ్యూజిక్ లు, పాటలు, ప్రసంగాలు, రణగొణ ధ్వనులు చేయవద్దని కోరారు. ఈ ఉత్తర్వులు ఈనెల 29వ తేదీ వరకు అమల్లో ఉంటాయని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై హైదరా బాద్ నగర పోలీస్ చట్టం, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కేసీఆర్ కీలక సూచనలు

హైదరాబాద్, ఫిబ్రవరి 1: బీఆర్ఎస్ రాజీలేని పోరాటాలతో రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకుంటుందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వ్యాఖ్యానించారు. గురువారం సాయంత్రం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేసీఆర్ సమావేశమయ్యారు. పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై దిశానిర్దేశం చేశారు. అలాగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో అనుసరించాల్సిన కార్యాచరణపై సూచనలు చేశారు.

ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపామని ఈ సందర్భంగా కేసీఆర్ తెలిపారు. తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపామని అన్నారు. బీఆర్ఎస్ రాజీలేని పోరాటాలతో రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకుందని పునరుద్ఘాటించారు.

# దళితుడు అంటే ఇంత చిన్నచూపా...

- అంత ఆయన ఇష్టమేనటా..?

- వద్దె నారాయణరావుని పార్టీ నుండి సస్పెండ్ చేయాలి

- ఎమ్మెల్యే,డిసిసి అధ్యక్షుడు సమక్షంలో దళితుడికి అవమానం



ఖమ్మం, ఫిబ్రవరి 1:(నేటినిజం ప్రతినిధి): కొనిజర్ల మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా పెద్దగోపతి గ్రామపంచాయతీ కార్యాలయ భవనం ప్రారంభోత్సవానికి విచ్చేసిన వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సన్మానించే కార్యక్రమంలో భాగంగా దళితుడు అనే వివక్షతో అవమానించిన వద్దే నారాయణ రావుని కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసిన జిల్లా కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్. అహంకార దోరణిలో ఎమ్మెల్యే ని సన్మానించడానికి వెళ్లిన దళిత నాయకుడు ఉటుకూరు రంజిత్ ను కాలర్ పట్టుకొని నెట్టివేయడం అవమానం, అమానుషమని మండిపడ్డారు. కేవలం దళితుడనే ఒకే ఒక్క కారణంతో తనను లెక్కచేయకుండా ఎమ్మెల్యే, జిల్లా పార్టీ అధ్యక్షుడు చెప్పుతున్న వినకుండా, బూతు పదజాలంతో దుర్భాషలాడుతూ మెడపట్టి గెంటి వేయడం చాలా దారుణమని ఇలా వ్యవహరించడం చాలా దుర్మార్గపు ఆలోచనని ఇలాంటి దుర్మార్గుల వల్ల కాంగ్రెస్ పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గా పనికిరాడని, అనర్హుడని ఈ విషయమై జిల్లా పార్టీ, మంత్రుల దృష్టికి తీసుకెళ్తామని వెంటనే నారాయణ రావుని కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

# ఇంద్రవెల్లి సభ సన్నాహక సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్



రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 1:(నేటినిజం ప్రతినిధి): రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఫిబ్రవరి 2న ఇంద్రవల్లిలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభ సన్నాహక సమావేశం బోథ్ నియోజకవర్గంలో పాటు నేరడిగొండ మండల కేంద్రంలో ఏఐసీసీ స్టేట్ కోఆర్డినేటర్ తుల అరుణ్ గారు,బోత్ నియోజకవర్గ ఇంచార్జీ ఆడే గజేందర్ గార్లతో ప్రభుత్వ విప్ వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ప్రజల కష్టంతో, ప్రజల ఆశీర్వాదంతో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని అన్నారు..పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని సూచించారు..

# అప్పుడు- ఇప్పుడు తేడాను చూపుతూ ఆర్థిక వ్యవస్థపై శ్వేతపత్రం విడుదల చేస్తామన్న ప్రభుత్వం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:ఈరోజు పార్లమెంట్‌లో 2024-25 మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నప్పుడు, కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ, "2014లో మా ప్రభుత్వం పగ్గాలు చేపట్టినప్పుడు, ఆర్థిక వ్యవస్థను దశలవారీగా చక్కదిద్దడం, పాలనా వ్యవస్థలను క్రమబద్ధీకరించడం చాలా బాధ్యతగా చేసాం. ప్రజలకు ఆశలు కల్పించడం, పెట్టుబడులను ఆకర్షించడం, అవసరమైన సంస్కరణలకు మద్దతు ఇవ్వడం ఈ కాలపు అవసరం. 'దేశానికి ప్రథమం' అనే మా బలమైన నమ్మకాన్ని అనుసరించి ప్రభుత్వం విజయవంతంగా చేసింది.... అని అన్నారు.

అప్పుడు, ఇప్పుడు ఆర్థిక వ్యవస్థ గురించి మాట్లాడుతూ, కేంద్ర ఆర్థిక మంత్రి "అప్పటి సంక్షోభం అధిగమించాం ఆర్థిక వ్యవస్థను సర్వతోముఖాభివృద్ధితో అధిక స్థిరమైన వృద్ధి మార్గంలో దృఢంగా ఉంచబడింది" అని అన్నారు.

'2014 వరకు మనం ఎక్కడ ఉన్నాం, ఇప్పుడు ఎక్కడ ఉన్నాం, ఇన్నాళ్ల దుర్వినియోగం నుంచి పాఠాలు నేర్చుకునేందుకే' ప్రభుత్వం సభలో శ్వేతపత్రం వేస్తుందని ఆవె ప్రకటించారు.

శ్రీమతి సీతారామన్ ఇంకా ఇలా అన్నారు, "పరిపాలన, అభివృద్ధి మరియు పనితీరు, సమర్థవంతమైన డెలివరీ, మరియు 'జన్ కళ్యాణ్' ఆదర్శప్రాయమైన ట్రాక్ రికార్డ్ 'వికసిత భారత్' లక్ష్యాన్ని సాధించడానికి ప్రజలు ఒక ప్రభుత్వానికి ఒక విశ్వాసం ఇచ్చారు, ఆశీర్వాదాలను ఇచ్చారు. రాబోయే సంవత్సరాలు, దశాబ్దాలలో మంచి ఉద్దేశ్యంతో, నిజమైన అంకితభావం, కృషితో పని చేస్తాం." అని శ్రీమతి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.

# ఐపిఓడబ్ల్యూ జాతీయ కన్వీనర్‌గా సంపంగి పద్మ ఎన్నిక

-మూడు విప్లవ మహిళా సంఘాలు విలీనం

-తెలంగాణ ఐపిఓడబ్ల్యూ నూతన కమిటీ కార్యదర్శిగా పెర్క సునీత




హైదరాబాద్ ఫిబ్రవరి 1 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); ప్రస్తుతం దేశంలో కొనసాగుతున్న మనువాద బ్రాహ్మణీయ పాలకవర్గం అభివృద్ధి చెందిన ఆధునిక సమాజాన్ని ధ్వంసంచేసి, తిరిగి పాత బానిస సమాజంలోకి స్త్రీలను నెట్టివేసే కుట్రలకు వ్యతిరేకంగా శ్రామిక మహిళా లోకం సంఘటితంగా ఉద్యమించాలని సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి మల్లెపల్లి ప్రభాకర్ పిలుపునిచ్చారు. గురువారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్, మేడ్చల్ లో మూడు విప్లవ మహిళా సంఘాల ప్రతినిధుల సభ జరిగింది. పీఓడబ్ల్యూ(విముక్తి) ఎం.పుణ్యవతి, పీఓడబ్ల్యూ(స్త్రీ విముక్తి-రాంచంద్రన్), బి.పావనీ, అఖిల భారత విప్లవ మహిళా సంఘం సంపంగి పద్మ ఆధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అథితిగా హాజరైన మల్లెపల్లి ప్రభాకర్ ప్రసంగించారు. స్త్రీలను మళ్ళా వంటింటికి, పిల్లలను కనే యంత్రాలుగా మార్చేందుకు మతం ముసుగులో జరుగుతున్న భయంకరమైన కుట్రల నేపథ్యంలో మూడు విప్లవ మహిళా సంఘాలు ఐక్యంగా కలిసి, పనిచేయాలను కోవడం మంచి పరిణామమని అభినందించారు. అన్నిరకాల వివక్షత, అణివేత, లైంగిక దోపిడీకి వ్యతిరేకంగా మహిళలను సంఘటిత పరిచి ఉద్యమించాల్సిన అవసరాన్ని వివరించారు. సతీ సహగమనం, బాల్య వివాహాలు గొప్ప సాంప్రదాయంగా కీర్తిస్తున్న మతతత్వ కార్పోరేట్ల శక్తుల దోపిడీని ఎండగట్టారు. నూతన ప్రజాస్వామిక విప్లవం ద్వారానే స్త్రీలకు సంపూర్ణమైన స్వేచ్ఛ, స్వతంత్రం సిద్దిస్తుందని స్పష్టం చేశారు. అనంతరం ఇకమీదట మూడు విప్లవ మహిళా సంఘాలు ఇండియన్ ప్రోగ్రేసివ్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఉమెన్స్ (భారత ప్రగతిశీల మహిళా సంఘం) గా కొనసాగుతుందని విలీన ప్రకటన చేసుకున్నారు. ఐపిఓడబ్ల్యూ జాతీయ కన్వీనర్ సంపంగి పద్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు బి.పావనీ, పెర్క సునీత, కోశాధికారి ఎం.పుణ్యవతి, సహాయ, ఉపాధ్యాక్షులు జరాఖాన్, బానుబేగం మరియు బందెల అరుణ, బొనుగుల లలిత తదితరులను కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నట్లు గురువారం రోజు పంపిన పత్రిక ప్రకటనలో ప్రకటించారు. ఇఫ్టూ షేక్ షావలి, రైతు-కూలీ సంఘం నకిరేకంటి చిట్టిబాబు, దక్షిణ భారతదేశ రాజకీయ సమాఖ్య మహమ్మద్ రషీద్, ఎ.ఐ.ఎఫ్.టి.యు. సుదాకర్ నూతనంగా ఏర్పడిన ఐపిఓడబ్ల్యూ మహిళా కార్యవర్గాన్ని అభినందించారు

# పలు వేడుకలలో పాల్గొన్న మల్లిబాబు యాదవ్



ఖమ్మం, ఫిబ్రవరి 1:(నేటినిజం ప్రతినిధి): కామేపల్లి మండలం రేపల్లె వాడ తండాకు చెందిన బానోత్ మంగు-సువార్త దంపతులకుమార్తెలు సలోమి, నీషశ్రీల స్తుతి కూడిక, చెవులుకుట్టు వేడుక కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్, కామేపల్లి మాజీ జెడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని చిరంజీవులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా అక్కడకు చేరిన కొంతమంది కాంగ్రెస్ పార్టీ అభిమానులు, సానుభూతి పరులు మల్లి బాబుని ఉద్దేశించి సుదీర్ఘ కాలంగా ప్రత్యక్ష రాజకీయాల్లో అనుభవం ఉన్న మీకు డిసిసిబి చైర్మన్ గా తప్పక అవకాశం ఇవ్వాల్సిందేనని తెలపగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆశీర్వదిస్తే ఏ పదవైనా తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నానని మల్లిబాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్. రేపోగు దేవరాజ్, ఎంపీటీసీ గుగులోత్ గబ్రు నాయక్, ఎల్ హెచ్ పిఎస్ మండల అధ్యక్షులు భూక్య నాగేంద్రబాబు, దేగల ఉపేందర్, వీరన్న, లాలు నాయక్, గుగులోతు శ్రీను, తేజావత్ రాందాస్, తేజవత్ రవి, తేజవత్ రమేష్, భానోత్ శ్రీను, గుగులోత్ శ్రీను, బానోత్ వీరన్న, రాములు తదితరులున్నారు.

# నంది అవార్డు పేరును గద్దర్ అవార్డుగా మార్చడం హర్షణీయం

-సామాజిక తెలంగాణ రాష్ట్ర సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పోకల కిరణ్ కుమార్

హైదరాబాద్ ఫిబ్రవరి 1 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); ఎంతో ప్రతిష్టాత్మకమైనటు వంటి కళాకారులకి ఇచ్చేటటువంటి పురస్కారం నంది అవార్డు పేరును మార్చి గద్దర్ అన్న అవార్డుగా నామకరణం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మంత్రివర్గ బృందం మొత్తం తెలంగాణ సమాజం ముందు వారి జయంతి రోజున జాతికి అంకితం చేయటం అనేది చాలా సంతోషదాయకం హర్షనీయమని సామాజిక తెలంగాణ రాష్ట్ర సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పోకల కిరణ్ కుమార్ అన్నారు. హైదరాబాదులోని బర్కత్ పుర రాష్ట్ర కార్యాలయం సామాజిక భవన్లో వివిధ ప్రజా సంఘాలతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గద్దర్ అన్న జయంతి సందర్భంగా తీసుకున్న తెలంగాణ ప్రభుత్వ నిర్ణయం తెలంగాణ రాష్ట్ర సాధన లో గద్దర్ అన్న చేసినటువంటి త్యాగానికి నిదర్శనమన్నారు. అనేక వర్గాల ప్రజలను వివక్షతకు అణిచివేతకు అవమానాలకు ఎలివేయబడినటువంటి వర్గాలను తన మాటల ద్వారా పాటల ద్వారా ఆటల ద్వారా ప్రపంచానికి ఒక సాంస్కృతిక విప్లవాన్ని తీసుకొచ్చినటువంటి ప్రజా యుద్ధ నౌక కద్దర్ అన్నతో పాటు పాటు మాజీ డిప్యూటీ స్పీకర్ సదా లక్ష్మమ్మ జయంతి కూడా ప్రభుత్వ అధికారికంగా జరిపి విగ్రహాన్ని ట్యాంక్బండ్ పై నెలకొల్పాలని వక్తలు తెలియజేస్తూ ప్రభుత్వం తీసుకున్న ప్రతి ఆలోచన విషయంలో ఎంతో గొప్ప ప్రజా పాలన అందిస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలతో పాటు ఈరోజు ఇక్కడ సమావేశమైనటువంటి సామాజిక తెలంగాణ రాష్ట్ర సమితి మరియు అనుబంధ సంఘాలు అదేవిధంగా టిఎంఆర్పిఎస్, బిఎల్ఎఫ్, బీసీ సంక్షేమ సంఘం దక్షిణాది రాష్ట్రాలు ప్రతినిధులు, ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ నాయకులు మరియు సామాజిక తెలంగాణ రాష్ట్ర సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు గోసంగి శ్రీనివాస్ మాదిగ,నక్క పరమేష్ యాదవ్ తదితర నాయకులు పాల్గొని హర్షం వ్యక్తం చేసారు.

# మాకు కూడా సీపీఎస్ అమలు చేయాలి



హైదరాబాద్, ఫిబ్రవరి 1: యూనివర్సిటీ అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలని ఔటా ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ జి.మల్లేశం డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర విద్యశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశంను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ప్రొఫెసర్ మల్లేశం మాట్లాడుతూ.. అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు కసరత్తులు జరుగుతున్న నేపథ్యంలో తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నామని చెప్పారు. తమకు సీపీఎస్ అమలు చేయాలని కోరారు. సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చలమల్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.
'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.